
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సిద్దిపేట

20

గురువారం 17 ఆగస్టు 2017

రోల్ 'మోడల్' స్కూల్


పాఠశాల నూతన భవనం

- రూ.3 కోట్లతో సర్కారు బడికి భవనం
- కావేరి సీడ్స్ అధినేత గుండవరపు భాస్కర్‌రావు చేయూత
- అధునాతన వసతులతో 6 నెలల్లో నిర్మాణం
- మంత్రి హరీశ్‌రావు చొరవతో సాధ్యం
- జిల్లాలోనే తొలి పాఠశాలగా గుర్తింపు
- పారుపల్లి ప్రభుత్వ పాఠశాలకు వైభోగం

5



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కలెక్టర్ పేషీలో సెలక్షన్ లిస్టు


- వైద్య ఆరోగ్యశాఖలో నియామకాల అవకతవకలపై విచారణ
- 'ఆంధ్రజ్యోతి' కథనంతో కౌన్సెలింగ్ వాయిదా

4

బతుకులు బండబారుతున్నాయ్

చిన్న గుడారంలో జీవిస్తున్న వడ్డెరులు
'డబుల్' మంజూరు చేయాలని వేడుకోలు

సీ ఎస్ లో


దౌలాపూర్‌లో డీజీపీఎస్ మిషన్‌తో సర్వే చేస్తున్న అధికారులు

రీసర్వేకు అడ్డంకులు

నిలిచిన ఇంటర్నెట్ సేవలు
దౌలాపూర్‌లో ఆగిన రీసర్వే
మొరాయిస్తున్న డీజీపీఎస్ మిషన్లు

5 లో

ఒకే ఒక్క టీకా..

- నేటి నుంచి రుబెల్లా వ్యాక్సినేషన్
- 9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలందరికీ టీకా
- వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి
- సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 2,43,249 మంది గుర్తింపు

4





తట్టు, రుబెల్లాపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన బ్యానర్లు


వ్యాక్సిన్ సిద్ధం

మంత్రి ఆదేశాలతో ఉరుకులు పరుగులు

- క్షేత్ర స్థాయిలో పరిశీలన
- అధికారులకు నాయకుల సూచనలు
- దసరా నాటికి పనులు పూర్తి చేయాలి
- మునిసిపల్ చైర్మన్ రాజనర్సు

4


డివైడరు పనులను పరిశీలిస్తున్న రాజనర్సు, తదితరులు



మిరుదొడ్డిలో అసంపూర్తిగా ఉన్న పశువుల ఆసుపత్రి

నత్తనడకన పశువుల ఆసుపత్రి నిర్మాణం

- ఏడాదైనా పూర్తికాని పనులు
- ఇబ్బందులు పడుతున్నరైతులు
- ఎమ్మెల్యే చొరవ చూపాలని విన్నపం
- అద్దె భవనంలో ఆసుపత్రి



ఎమ్మెల్యే చేతుల మిదుగా ప్రారంభమైన శిలాఫలకం

మిరుదొడ్డి: శిథిలావస్థలో ఉన్న పశువుల ఆసుపత్రికి పంచాయతీరాజ్ ద్వారా సుమారు రూ.25లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. గత ఎడాది రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి 22-09-2016 రోజున పశువుల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. దీంతో కాంట్రాక్టర్ స్లాబ్ వరకు నిర్మించి వదిలేశారు. శాఖలో నిధులు పుష్కలంగా ఉన్న కాంట్రాక్టర్ మాత్రం తిరిగి పనులను ప్రారంభించకపోవడంతో ఆసుపత్రికి వచ్చే సిబ్బంది, రైతులు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. పనులను ప్రారంభించి సంవత్సరం కావస్తున్న కూడా ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాకపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. ఆసుపత్రి పనులు పూర్తైయ్యే వరకు గ్రామంలో చిన్నపాటి అద్దె ఇంట్లో ఆసుపత్రిని కొనసాగిస్తున్నారు. అక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడం వలన పశువైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చొరవతీసుకుని ఆసుపత్రి పనులను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

-పశువైద్యాధికారి దీప్తి



పశువుల ఆసుపత్రి పనులను త్వరగతిన పూర్తి చేసి, సమస్య పరిష్కరించాలి. మధ్యలో అగిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలి. అద్దె ఇంట్లో పశువుల ఆసుపత్రిని కొనసాగించడం వలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నాము.

త్వరలోనే పనులను ప్రారంభిస్తాం..

పశువుల ఆసుపత్రి పనులను త్వరలోనే ప్రారంభిస్తాము. అనివార్య కారణాల వలన నిర్మాణ పనులను నిలిచిపోయాయి. త్వరలోనే పశువుల ఆసుపత్రి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకోస్తాము.

-పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణారెడ్డి

గ్రామీణ తపాలా సేవకుల నిరవధిక సమ్మె

- డివిజన్‌లో 500 మంది ఉద్యోగులు
- అరకొర వేతనంతో జీవనం
- ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాల కరువు
- పెన్షన్ సౌకర్యం కూడా లేదు
- టార్గెట్ల పేరుతో అధికారుల వేధింపులు
- సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



సంగారెడ్డిలోని ప్రధాన తపాలా కార్యాలయంలో నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామీణ తపాల సేవకులు

సంగారెడ్డి రూరల్ : గ్రామీణ తపాలా ఉద్యోగులు సంగారెడ్డిలో ప్రధాన తపాల కార్యాలయం వద్ద బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని తేల్చిచేప్పారు. కేంద్ర ప్రభుత్వ తపాల శాఖలో అఖిల భారత గ్రామీణ తపాల సేవకులుగా విధులు నిర్వహించే వారికి శ్రమకు తగ్గ ప్రతిఫలం లభించడం లేదని... కనీసం ఈఎస్ఐ. పీఎఫ్ సౌకర్యాలు లేక చాలిచాలని జీతంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తపాల శాఖలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, డిస్పాచ్ ఏజెంట్స్, చేల్ క్యారియర్స్ మూడు విభాగాల్లో గ్రామీణ తపాల సేవకులు సేవలందిస్తారు. వీరిలో బీపీఎం సబ్ డివజన్‌లో విధులు నిర్వహిస్తుండగా, డిస్పాచ్ ఏజెంట్లు ఇంటింటికి తిరిగి ఉత్తరాలను అందిస్తారు. మేల్ కొరియర్స్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఉత్తరాలను సేకరించి కార్యాలయానికి చేరవేస్తారు. గ్రామీణ తపాల సేవకులు కేవలం ఉత్తరాలను అందించడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆసరా పించన్లు, జాతీయ ఉపాధి హామీ కూలీ డబ్బులను కూడా అందజేస్తున్నమన్నారు. వీటితో పాటు సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఇంటింటికి తిరిగి ఖాతాలు తెరిపించడం, పుష్కరాల సమయంలో గోదావరి జలాలు విక్రయించడం, భద్రాచలం, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చే ప్రసాదాలు, క్యాలెండర్లు, డైరీలు విక్రయించడం తదితర సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లుతున్న గ్రామీణ తపాల సేవకులకు కనీస వేతనాలు కూడా చెల్లించకుండా నెలకు నామమాత్రంగా రూ.6వేల నుంచి పది వేల వరకు మాత్రమే అందిస్తున్నాయన్నారు. దీంతో తమ కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు మూడు గంటల వరకు మాత్రమే పని చేయాలని నిబంధనలు ఉన్నా 8నుంచి 10 గంటల వరకు పని చేస్తున్నామని ఆయినా తమ సేవలను గుర్తించకుండా అధికారులు వేదింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తమకు టార్గెట్లు విధించి అధికారులు వేధిస్తున్నారని, తమ టార్గెట్ పూర్తి కాని పక్షంలో వేతనాల్లో కోతలు విధిస్తున్నారని తెలిపారు. తమకు వచ్చేదే చాలీ చాలని వేతనాలని వాటిలో నుంచి టార్గెట్ పూర్తి కాలేదని జీతాల్లో నుంచి తీసుకోవడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.

ఈఎస్ఐ. పీఎఫ్ సౌకర్యాలు లేవు...

తాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్నా తమను పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ సేవలందిస్తున్న తపాల సేవకులకు వచ్చే జీతంలో నుంచి సగం బస్, ఆటో చార్జిలకే వెచ్చించాల్సి వస్తున్నదని ఆందోళన చెందుతున్నారు. అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకునేందుకు కూడా ఈఎస్ఐ సౌకర్యం లేదు కనీసం రిటైర్మెంట్ తరువాత పెన్షన్ కూడా చెల్లించరన్నారు. పీఎఫ్ సౌకర్యాలు ఉన్నా తమకు కొంత డబ్బులు అందుతాయని ధీమాగా ఉండేవారమని తమకు ఆ సౌలభ్యం కూడా లేకపోయిందని ఆవేదన చెందుతున్నారు. తపాల సేవకుల సమస్యలపై ప్రధాన మోదీ కమలేష్ చంద్ర కమిటీ వేయగా వారు సర్వే చేసి తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేస్తున్నారని గ్రహించి తమ సమస్యలపై 424 పేజీల నివేదికను సమర్పించారని తెలిపారు. అయినా కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోలేదని, చేసేది లేక యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చెపట్టామని వారు తెలిపారు. ఇకనైనా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

తపాల ఉద్యోగుల డిమాండ్లు ఇవే...

- ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్‌పే కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలి.
- 8 గంటల పనితో సివిల్ సర్వెంటు హోదా కల్పించాలి.
- కాట్ ఢిల్లీ, చెనై బెంచ్ తీర్పులకనుగుణంగా జీడీఎస్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
- టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధించడం మానివేయాలి.
- ఉద్యోగ భద్రత కల్పించాలి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అందజేయాలి

సమ్మె విరమించేది లేదు



మా సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె యధావిధిగా కొనసాగుతుంది. తపాల సేవకులు మూడు గంటల వరకు సేవలందిచాలని నిబంధనలు ఉన్నా ఎనిమిది గంటలు పని చేస్తున్నాం. అయినా మా సేవలను గుర్తించడం లేదు. మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

-పి.సత్యనారాయణ,ఏఐజీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు

అధికారుల వేధింపులు ఆపాలి



టార్గెట్ల పేరుతో అధికారులు వేధింపులు నిలిపివేయాలి. అధికారుల వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొంటున్నాయి. కనీస వేతనాలు అమలు చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అందించేందుకు మా సేవలను వినియోగించాలి.

-యూ.బస్వరాజ్, డివిజన్ కార్యదర్శి

మాకు న్యాయం చేయండి



మా సమస్యలు పరిష్కరించి న్యాయం చేయండి. జీతాలు సరిపోక పిల్లలు పస్తులుంటున్నారు. అనారోగ్యాలకు గురైతే ఆసుపత్రులకు వెళ్లాలంటే మాకు ఈఎస్ఐ కార్డు కూడా లేదు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి. ఎనిమిది గంటలు పనిచేసేలా చూడాలి.

-టప్ప యాదమ్మ, తపాల సేవకురాలు

సెప్టెంబరు 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

ఉద్యోగపర్వం

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు



ఉపాధ్యాయులందరు సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి. వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ప్రపంచ బ్యాంక్ ఆదేశానుసారం నూతన ఆర్థిక విధానాల అమలులో భాగంగా 2004 జనవరి 1 నుంచి ఆ నాటి ఎన్‌డీఏ ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానంతో ఉమ్మడి రాష్ట్రంలో లక్ష20వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగుల కుటుంబాల భద్రత అగమ్యగోచరంగా మారింది. కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఇటీవల మృతిచెందిన రిటైరైన ఉపాధ్యాయ ఉద్యోగుల కుటుంబాలు గ్రాట్యూటి, పీఎఫ్ లేక, పెన్షన్ అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తాం. నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేపడుతాం. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తాం.

-నర్సాపూర్‌రూరల్

శ్రావణమాసంలో శుక్ర, మంగళవారాలకు ప్రత్యేకత

- మల్లికార్జున స్వామి ఆలయ పూజారి గంటంబొట్ల రవిప్రసాద్‌శర్మ

భక్తి



శ్రావణ మాసానికి ఎంతో విశిష్టత ఉంది. ప్రధానంగా ఈ మాసంలో వచ్చే శుక్ర, మంగళవారాలకు ప్రత్యేకస్థానం ఉంది. ఈ మాసం ఆడవాళ్లకు ఎంతో ముఖ్యమైంది. నాల్గు శుక్రవారాలు ఉదయం లేచి తలంటు స్నానం చేసి అమ్మవారిని పూజించాలి. ఇందులో రెండో శుక్రవారం చాలా ముఖ్యమైనది. శుక్లపక్ష పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ఆ రోజు వరలక్ష్మీవ్రతం ఆచరిస్తారు. దీంతో లక్ష్మీదేవి కటాక్షం లభించి సకల సిరి సంపదలు, పుత్ర, సంతానాభివృద్ధి సుఖసంతోషాలు కల్గుతాయి. ఈ మాసంలో లక్ష్మీవ్రతం ఆచరిస్తే శుభప్రదం. మంగళవారాలు నోము ఆచరిస్తే సౌభాగ్యవంతులవుతారు. పసుపు, కుంకుమ కలకాలం నిలుస్తుంది. శ్రావణ మంగళవారం వ్రతాలు చేస్తే లక్ష్మీకటాక్షం కలిగి ఆరోగ్యవంతులుగా భర్త, పుత్రులతో చల్లగా ఉంటారు.

- కౌడిపల్లి

జాతీయ జెండాకు అవమానం

- కట్కూర్ పాఠశాలలో అవనతం చేయని సిబ్బంది
- హెచ్‌ఎంపై గ్రామస్థుల మండిపాటు



బుధవారం ఉదయం వరకు కట్కూరు పాఠశాలలో అవనతం కాని జాతీయ జెండా

అక్కన్నపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న అక్కన్నపేట మండలం కట్కూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అయితే.. సూర్యాస్తమయానికి ముందే జాతీయ జెండాను అవనతం చేయాల్సి ఉండగా, మరుసటి రోజు ఉదయం 9.30 గంటల వరకు పట్టించుకోలేదు. దీంతో గ్రామస్థులు హెచ్‌ఎం లక్ష్మారెడ్డిపై మండిపడ్డారు. ఉదయం 9.30 గంటలైనా పాఠశాలకు ఎవరూ రాకపోవడంతో స్థానికులే జాతీయ జెండా అవనతం చేసేందుకు వచ్చారు. అదే సమయంలో హెచ్‌ఎం పాఠశాలకు వచ్చి జెండాను దించారు. ఇప్పటి వరకు జెండాను ఎందుకు దించలేదని ప్రశ్నించిన వారిపైనే హెచ్‌ఎం అసహనం వ్యక్తం చేశారని గ్రామస్థులు తెలిపారు. కట్కూర్ సర్పంచ్ బదుగు రాంచంద్రం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ జాతీయ జెండాను అవమానపర్చిన హెచ్‌ఎం లక్ష్మారెడ్డిపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- జిల్లా గౌడ సంక్షేమ సంఘం డిమాండ్

చేర్యాల: సర్దార్ సర్వాయి పాపన్న జయంత్యుత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు ముత్యం నర్సింహులు, మండలాధ్యక్షుడు మేరుగు కృష్ణ, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజు డిమాండ్ చేశారు. బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. బహుజనుల అభ్యున్నతికోసం పోరాటం చేసిన మహనీయుడి త్యాగాన్ని గుర్తించాలన్నారు. సర్వాయి పాపన్న పోరాట పటిమను గుర్తించిన బ్రిటిష్ పాలకులు లండన్‌లో అల్బర్ట్ మ్యూజియంలో స్మారక విగ్రహాన్ని ఏర్పాటు చేసినా మన పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. అన్ని వర్గాల మనోభావాలను కాపాడేందుకు కృషిచేస్తున్న ప్రభుత్వం సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు.

ఫార్మాలో విద్యుదాఘాతంతో యువకుడి మృతి

- 'ఎమ్మెసెన్' యాజమాన్య నిర్లక్ష్యంతోనే ఘటన ● తప్పించుకునేందుకు యాజమాన్యం యత్నం ● నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్

పటాన్‌చెరు రూరల్: పాశమైలారం ఎమ్మెసెన్ ఫార్మా పరిశ్రమలో బుధవారం జరిగిన ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. బీడీఎల్ సీఐ వేణు గోపాల్‌రెడ్డి, మృతుడి సంబంధీకులు అందించిన వివ రాల ప్రకారం... బీహార్ రాష్ట్రం వైశాలి జిల్లా ఖతారా గ్రామానికి చెందిన ఉపేందర్‌రాయ్(38) పాశమైలారం ఎమ్మెసెన్ ఫార్మా పరిశ్రమలో ఓ సివిల్ కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం విధి నిర్వహణలో వ్యాక్యూమ్ పంప్ వద్ద పని చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. యాజమాన్యం వెంటనే అతడిని ఇస్నాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి బీరంగూడలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఉపేందర్‌రాయ్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న బీడీఎల్ పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఉపేందర్ రాయ్ మృతదేహం

పరిశ్రమ తీరుపై అన్నీ అనుమానాలే

ఉపేందర్‌రాయ్ పరిశ్రమకు చెందిన కార్మికుడు కాదని, సివిల్ కాంట్రాక్టర్ వద్ద పని చేస్తున్నాడని యాజమాన్యం చెబుతున్న తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమ ఉద్యోగి కానప్పుడు అతడు పనిచేస్తున్న ప్రదేశంలో విద్యుత్ సరఫరా ఉందని ముందే హెచ్చరించి, సరఫరా ఎందుకు నిలిపి వేయలేదని పాశమైలారం ఎంపీటీసీ శ్రీనివాస్ ప్రశ్నించారు. యాజమాన్యం నిర్లక్ష్యంతో మృతిచెందితే బాధ్యత లేదని ప్రశ్నించారు. మృతుడి కుటుంబానికి రూ.20 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. కాగా విద్యుదాఘాతంతో మృతిచెందితే కావాలనే ఆస్పత్రికి తరలించి మృతదేహాన్ని బయటకు తేవటానికే యాజమాన్యం హైడ్రామా ఆడిందని బంధువులు ఆరోపించగా, ప్రాణాలు కాపాడటానికే ఆస్పత్రికి తరలించామని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. యాజమాన్య తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నందున ఆ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించకుంటే ఊరుకోబోమని స్థానిక నేతలు తెలిపారు.

గంజాయి తోటలపై పోలీసు దాడులు

కంగ్టి: నమ్మదగిన సమాచారం మేరకు గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి తోటపై దాడులు నిర్వహించి రూ.5 లక్షలు విలువ చేసే 2 వేల గంజాయి మొక్కలను ధ్వంసం చేసినట్లు కంగ్టి సీఐ తిరుపతి యాదవ్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ఎన్కెముర్ని గ్రామ శివారులో మనూరు మండలం ఇరక్‌పల్లి తండాకు చెందిన రాథోడ్ మారుతి, రాథోడ్ మారోనిబాయి కందిలో అంతర పంటగా 18 గుంటల విస్తీర్ణంలో 2 వేల గంజాయి మొక్కలు సా గు చేశారన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి బుధ వారం దాడులు చేసి రూ.5 లక్షల విలువ చేసే గంజాయి మొక్కలను ధ్వంసం చేశామన్నారు. నిందితులు మారుతి, మారోనిబాయిపై కేసు నమోదు చేశామని సీఐ తిరుపతి యాదవ్ తెలిపారు.



గంజాయి తోటను ధ్వంసం చేస్తున్న సీఐ, సిబ్బంది

విద్యుదాఘాతంతో గేదె మృతి

చేర్యాల: మండలంలోని చుంచనకోట గ్రామానికి చెందిన బింగి అయిలయ్య వ్యవసాయబావి సమీపంలో విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రోజు మాదిరిగానే వ్యవసాయ పనులకు వెళ్లగా బావి వద్ద గడ్డి మేస్తున్న గేదె పక్కనే ఉన్న సూర్న ఎల్లయ్య బావి మోటారు వద్దకు వెళ్లి నీరు తాగుతుండన్నాడు. స్టార్టర్ వైరు తేలి ఉండటంతో విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడింది. దీంతో సుమారు రూ.40వేల నష్టంవాటిల్లిందని అయిలయ్య వాపోయాడు. ఈ విషయమై ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

ట్రాక్టర్ ఢీ కొనడంతో మాజీ సర్పంచ్ మృతి

నారాయణఖేడ్: ట్రాక్టర్ ఢీ కొనడంతో కల్హేర్ మండలం నాగ్‌ధర్ మాజీ సర్పంచ్ బెల్లి విఠల్ గుప్త(65) మృతి చెందారని ఎస్ఐ నరేందర్ బుధవారం తెలిపారు. నాగ్‌ధర్‌కు చెందిన విఠల్‌గుప్త స్కూటీపై నారాయణఖేడ్‌కు వస్తుండగా ఖాంజీపూర్ సమీపంలో వెనుక నుంచి ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విఠల్ 1988లో నాగ్‌ధర్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, 1993 వరకు సర్పంచ్‌గా సేవలు అందించారన్నారు. మృతుడి భార్య సువర్ణ పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా.. విఠల్‌కు భార్య, ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ రాములుచిష్టే, సర్పంచ్ సరస్వతి వెంకటేశం, ఎంపీటీసీ రాములు, మాజీ సర్పంచ్ రాములు, కిషన్‌రావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం కన్వీనర్ మాణిక్‌ప్రభు, కల్హేర్ మండల సంఘం అధ్యక్షుడు మహేశ్వర్, ఆత్మ చైర్మన్ చీనూరి భాస్కర్ విఠల్ మృతిపై సంతాపం తెలిపారు.



ఘటనా స్థలంలో మాజీ సర్పంచ్ విఠల్ మృతదేహం

'డైట్‌సెట్'లో సీటు రాలేదని విద్యార్థిని ఆత్మహత్య

చేగుంట: డైట్‌సెట్‌లో సీటు రాలేదన్న మనస్తాపంతో ఒంటిపై కిరోసిన్ పోసుకుని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. చేగుంట ఎస్ఐ సత్యనారాయణ కథనం ప్రకారం... రెడ్డిపల్లికి చెందిన ముప్పిడి ఇందు(17) ఇటీవల ఇంటర్మీడియెట్ పూర్తి చేసి, డైట్‌సెట్ పరీక్ష రాసింది. అందులో ఉత్తీర్ణత సాధించకపోవడంతో మనస్తాపం చెందిన ఇందు బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఊరుకోళ్ల మృతి

హత్నూర: మండల పరిధిలోని గుండ్లమాచునూర్ గ్రామానికి చెందిన ఎండీ జలీల్ అనే వ్యక్తి పెంచుకుంటున్న 15 ఊరుకోళ్లు ఒక్కసారిగా మృతిచెందాయి. ఇంటి ఎదుట ఉన్న కొద్దిపాటి స్థలంలో గదిని నిర్మించి అందులో ఊరుకోళ్లను పెంచుతున్నాడు. మంగళవారం సాయంత్రం నుంచి వాటిలో ఒక్కొక్కటిగా బుధవారం ఉదయం వరకు 15 మృతిచెందడంతో జలీల్ ఆందోళన చెందాడు. పశుసంవర్థక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చాన్నన్నాడు.



మృతిచెందిన కోళ్లు



స్తంభాలు సరిచేయాలని అధికారులకు సూచిస్తున్న రాజనర్సు

మంత్రి ఆదేశాలతో నాయకులు, అధికారుల

ఉరుకులు పరుగులు

- అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో పరిశీలన
- అధికారులకు నాయకుల సూచనలు
- దసరా పండుగ నాటికి పనులు పూర్తి చేయాలి
- మునిసిపల్ చైర్మన్ రాజనర్సు

సిద్ది పేట కల్చరల్: అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచేందుకు మంత్రి ఆదేశాలు ఇవ్వడంతో నాయకులు, అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. సిద్దిపేటలోని ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మించడానికి స్థలాన్ని మునిసిపల్ కమిషనర్ రాజనర్సు, జిల్లా అధికారులు పరిశీలించారు. అనంతరం ఇమాంబాద్ రోడ్డులో రూ.30 లక్షలతో నిర్మిస్తున్నముదిరాజ్ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. దసరా నాటికి పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మంత్రి హరీశ్‌రావు సూచించారని ఈ మేరకు ఆయా కాంట్రాక్టర్లు, అధికారులు పనులు వేగవంతం చేయాలని మునిసిపల్ చైర్మన్ రాజనర్సు ఆదేశించారు. కొడకండ్ల 220 కేవీ నుంచి సిద్దిపేట పవర్‌హౌజ్ వరకు వచ్చే విద్యుత్ లైన్ల కోసం నిర్మించే పెద్ద విద్యుత్ స్థంభాలు డివైడర్లకంటే రోడ్డు వైపు ఎక్కువగా రావడంతో ప్రజలకు ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగుతాయని మంత్రి గుర్తించడంతో విద్యుత్‌శాఖ డైరెక్టర్ జగత్‌రెడ్డి వాటిని పరిశీలించారు. అక్కడినుంచి విద్యుత్ లైన్‌ను ప్రత్యామ్నాయంగా పలురోడ్లను పరిశీలించారు. ఈ సమస్యపై మంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

కోమటిచెరువు అభివృద్ధిలో భాగంగా....

కోమటిచెరువు అభివృద్ధిలో భాగంగా చెరువు మత్తడి దూకే ప్రాంతంలో ఎత్తుగా ఉండి నీరు వెనక్కి వస్తుందని మంత్రి సూచించడంతో ఆ ప్రాంతం లెవల్ సరిచేసి నీరు సులభంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారికి మునిసిపల్ చైర్మన్ రాజనర్సు సూచించారు. ఆయన వెంట ఓఎస్‌డీ బాలరాజు, పంచాయితీ రాజ్ అధికారి వేణుగోపాల్, చారి, ట్రాన్స్ కో డైరెక్టర్ జగత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ బాల్‌నర్సయ్య, మునిసిపల్ అధికారులు లక్ష్మణ్, ఇంతియాజ్, కౌన్సిలర్ వెంకట్‌గౌడ్, నాయకుడు అకీల్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

నాన్చడమే.. అస్సలు తేల్చరు

- టేక్మాల్ సోలార్ భూములపై కొలిక్కిరాని విచారణ
- సర్వే పేరుతో నెలల తరబడి కాలయాపన

ఆంధ్రజ్యోతి, మెదక్: ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతుంటే అడ్డుకోవడం అధి కారుల బాధ్యత. పోనీ వాళ్లకు సమాచారం లేదంటే.. కనీసం స్థానికులు ఫిర్యాదు చేస్తే అయినా స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకోవాలి. కానీ ఇక్కడ ఆ రెండూ జరగనట్లే. అక్రమాలు జరుగు తున్నాయి మొర్రో.. అని ఆధారాలతో సహా అందిం చినా వారు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జరుగు తున్న పరిణామాలను గమనిస్తే కొందరు అధికారులు కంపెనీ యాజమాన్యాలకు లోపాయికారిగా సహకరి స్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నిష్పక్ష పాతంగా విచారణ జరిపి ప్రభుత్వ భూములను పరి రక్షిస్తామని జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చిన హామీలు ఆచరణకు నోచుకోవడం లేదు.

సర్కారు భూములకు సోలార్ చెర

జిల్లాలోని టేక్మాల్, పాపన్నపేట మండలాల పరిధి లో రెండు భారీ సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. దాదాపుగా పనులు కూడా పూర్తి కావ చ్చాయి. సుమారు 8 గ్రామాల్లో వీటి కోసం పెద్ద ఎత్తున భూములను సేకరించారు. వందల ఎక రాల్లో సోలార్ ప్యానళ్లను నిర్మిస్తున్నారు. పట్టా భూములతో పాటు వివాదాస్పద, ప్రభుత్వ భూములు కూడా కొనుగోలు చేసి ప్లాంట్ నిర్మాణం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల చెరువులు, కుంటల పరిధి లోనూ నిర్మాణాలు చేసినట్లు తేలింది. అయినప్పటికీ సమగ్ర విచారణకు మాత్రం రెవెన్యూ అధికారులు ముందుకు రావడం లేదు. టేక్మాల్, ఎక్లాస్‌పూర్, ధనూర, పాల్వంచ తదితర గ్రామాల పరిధిలోని అసైన్డ్ భూములు భారీగా చేతులు మారినట్లు తెలుస్తోంది.

కలెక్టర్ పేషీలో సెలక్షన్ లిస్టు

- వైద్య ఆరోగ్యశాఖలో నియామకాల అవకతవకలపై విచారణ
- 'ఆంధ్రజ్యోతి' కథనంతో కౌన్సెలింగ్ వాయిదా

సిద్ది పేట రూరల్ : సిద్దిపేట వైద్యఆరోగ్య శాఖలో ఏన్‌ఎచ్‌ఎం, ఆర్‌బీఎస్‌కే పథకాల ద్వారా సిబ్బంది నియామకం లిస్ట్ కలెక్టర్ పెషీలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. 'మెరిట్‌లిస్ట్ లేకుండానే సెలక్షన్'? అనే శీర్షికన ఆంధ్రజ్యోతి పత్రికలో ఈనెల 14న కథనం ప్రచురితమైనది. స్పందించిన కలెక్టర్ సెలక్షన్ లిస్ట్‌ను తెప్పించుకొని నియామకాల్లో గల తప్పిదాలను మూల కారణాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీ చేసినపుడు 4 నెలలుగా ఏర్పడిన జాప్యం, ఎంపిక విధానం, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ప్రమేయం వంటి సమాచారంపై కలెక్టర్ ఆరా తీసినట్టు తెలిసింది. 134 ఖాళీలకు గాను 653 దరఖాస్తులు వచ్చిన్నట్లు తెలుసుకున్న కలెక్టర్ మెరిట్ లిస్టు ఎందుకు ప్రచురించలేదంటూ సంబధిత అధికారులను ప్రశ్నించారని సమాచారం. దరఖాస్తులన్నింటినీ



(ఫైల్ ఫొటో)

మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి మెరిట్, రోస్టర్ విధానంలో అభ్యర్థులను ఎంపిక చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించిన్నట్లు తెలిసింది.

గందరగోళంలో

జిల్లా వైద్యఆరోగ్యశాఖలో ఔట్‌సోర్సింగ్ విధానానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో గందరగోళం నెలకొన్నది. 134 పోస్టులకు గాను 653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్టు ప్రచురించకుండానే సెలక్షన్ లిస్టు వెబ్‌సైట్‌లో పొందుపర్చడంతో కొంత మంది అభ్యర్థులు పలు అనుమాలు వ్యక్తం చేస్తున్నారు. సెలక్షన్ అయిన అభ్యర్థులు ఉద్యోగం వచ్చిందన్న సంతోషం లేకుండానే కౌన్సిలింగ్ వాయిదా వేయడం నిరాశను మిగిల్చింది. ఈ నెల 17 గురువారం కౌన్సిలింగ్ ఉన్నట్లు కొంతమందికి కాల్ లెటర్స్ శాఖ పరంగా అందించారు. ఒక విభాగంలో ఉన్న పోస్టుల కన్నా అధిక సంఖ్యలో కాల్ లెటర్స్ పంపించినట్లు తెలిసింది ఎవరికి ఉద్యోగం వచ్చిందో తెలుసుకోలేని పరిస్థితుల్లో అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు. మెరిట్ ఆధారంగా సెలక్షన్ జరగలేదని కొంత మంది అభ్యర్థులు సంబంధిత కార్యాలయానికి వెళ్లి అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. అధికారులు తప్పిదాలకు పాల్పడటం వల్ల అభ్యర్థులలో ఆందోళన నెలకొన్నది. పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని అభ్యర్థులు కోరుతున్నారు. అభ్యర్థుల మెరిట్ ఆధారంగా రూపొందించిన లిస్టును ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఒకే ఒక్క టీకా

- నేటి నుంచి రుబెల్లా వ్యాక్సినేషన్ పంపిణీ
- 9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు టీకా
- వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి
- జిల్లా వ్యాప్తంగా 2,43,249 మంది గుర్తింపు
- ప్రారంభించనున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

సిద్ది పేట కల్చరల్ : చిన్నారులకు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి కల్పించేందుకు ప్రధానంగా తట్టు వ్యాధి వల్ల తలెత్తే సమస్యల నివారణకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్‌వో) కొత్తగా ప్రవేశపెట్టిన మిజిల్స్‌రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సినేషన్ ఈరోజు నుంచి జిల్లావ్యాప్తంగా ప్రారంభించనున్నారు. నేటి నుంచి వచ్చేనెల 25 వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ అందజేస్తారు. ఇందుకు ముమ్మర ఏర్పాట్లు చేశారు. జిల్లావ్యాప్తంగా 2,43,249 మంది బాల బాలికలను గుర్తించినట్లు వైద్యాధికారి ప్రవీణ్ చందర్ తెలిపారు. ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు వైద్యాధికారులు ఫ్లెక్సీ, కరపత్రాలు, ఆటోకు బ్యానర్ కట్టి గ్రామ స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

రుబెల్లా ప్రాణాంతక అంటు వ్యాధి. "మజిల్స్ ఆర్ఎన్ఏ" వైరస్ ద్వారా ఈవ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. వ్యాధి సోకిన వ్యక్తి తుమ్మినపుడు, దగ్గినపుడు ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. తద్వారా వ్యాధి సోకిన వారిలో రోగనిరోధక శక్తి తగ్గి ఆరోగ్యం మరింత క్షీణించి ప్రాణాంతకంగా మారే అవకాశముంది. గర్భిణులకు ఈ వ్యాధి సోకితే కడుపులో ఉన్న శిశువుకు కూడా ప్రాణాంతంగా మారడం లేదా అంగవైకల్యంతో జన్మించే అవకాశముంటుంది. ఈ వ్యాధి సోకితే చిన్నారుల శరీరంపై దద్దుర్లు రావడం, దగ్గు, తీవ్ర జ్వరం, మెదడు వ్యాపువ్యాధి, ఫీట్స్ వస్తాయి.

2,43,249 బాలబాలికల గుర్తింపు

జిల్లావ్యాప్తంగా 9నెలల నుంచి 15 ఏళ్ల లోపు బాల బాలికలు 2,43,249 మందిని అధికారులు గుర్తించారు.



బెలూన్‌ను ఎగురవేస్తున్న మంత్రి హరీశ్‌రావు

గుర్తించిన బాలబాలికలకు దశల వారిగా ఈ ఎంఆర్ టీకాను అందిస్తారు. ఈ టీకాల వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవని, ఏదైనా ఇబ్బంది ఉంటే స్థానిక ఆస్పత్రిలో చూపించాలని వైద్యాధికారులు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 34 పీహెచ్‌సీల్లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచారు. నేటి రోజు లాంఛనంగా కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ వ్యాక్సిన్ మొదట 15 రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ టీకాను అందించేందుకు చర్యలు తీసుకున్నారు.

కేంద్రాలను చేరిన వ్యాక్సిన్

జిల్లాలో ఏర్పాటు చేసిన 34 పీహెచ్‌సీ సెంటర్లు, జిల్లా కేంద్ర ఆసుపత్రి, గజ్వేల్ ఏరియా ఆసుపత్రి, సామాజిక ఆరోగ్య కేంద్రాలు నంగునూర్, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్‌లలో సబ్‌సెంటర్లు 194 చోట్లకు ఈ వ్యాక్సిన్ చేరుకుంది. 315 మంది ఏఎన్ఎంలు, ఏడుగురు పీవోలు, 74 మంది సూపర్‌వైజర్లు, సిబ్బందిని నియమించారు.

ఆరోగ్య జిల్లాగా మారుద్దాం
- హరీశ్‌రావు మంత్రి

సమాజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే..దేశం ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్య జిల్లాగా మార్చాలంటే చిన్నారులకు ప్రాణాంతక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించాలి. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో చిన్నారులకు ఈ టీకాలను వేయించాలి. ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అందరికే కనపడేలా బెలూన్‌ను ఎగరేశాం.

చిన్నారులకు ఈ టీకా తప్పనిసరి
- ప్రవీణ్‌చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



ఇది అంటువ్యాధి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఎంఆర్ టీకాను పిల్లలకు తప్పనిసరిగా వేయించాలి. 9 నెలల నుండి 15 ఏళ్లలోపు చిన్నారులకు మాత్రమే ఈ టీకాను వేస్తారు. పిల్లలకు ఇది వరకే టీకాలు వేసినా కచ్చితంగా మళ్లీ వేయించాలి. ఈ వ్యాక్సిన్ చాలా సురక్షితమైనది. దీని ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లుండవు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిపడా వ్యాక్సిన్ అందుబాటులో ఉంది.



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ విక్రం

మీజిల్స్ రుబెల్లాకు ఏర్పాట్లు పూర్తి

- ఆరోగ్యశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ విక్రం

కొండపాక: రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆరోగ్యశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విక్రం తెలిపారు. కొండపాక మండలం కుకునూర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మిజిల్స్, రుబెల్లా వాక్సినేషన్ కార్యక్రమం రాష్ట్రం అంతటా నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మైక్రో యాక్షన్‌ప్లాన్ ప్రకారం 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు వాక్సినేషన్ వేయిం చాలని సూచించారు. పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలోని రికార్డులను పరిశీలించారు. వ్యాక్సినేషన్ సమర్థవంతంగా నిర్వహించాలని సూచి ంచారు. పీహెచ్‌సీ వివరాలను హెచ్ఇవో లింగమూర్తి ఆయనకు వివరించారు. ఆయన వెంట గజ్వేల్ కస్టర్ హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ ఉన్నారు.


సమ్మె చేస్తున్న 'జీడీఎస్'లు

గ్రామీణా డాక్ సేవకులకు సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలి

- సంఘం రాష్ట్ర కోశాధికారి మంద ఆంజనేయులు

సిద్ది పేట రూరల్ : తపాలశాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవకులకు సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలని 'ఆల్ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్' తెలంగాణ రాష్ట్ర కోశాధికారి మంద ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేటలోని సబ్ డివిజన్ పోస్టాఫీస్ ఎదుటసమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టులను అమలు చేయాలన్నారు. అలాగే జీడీఎస్‌లకు 8 గంటలకు పనిని కుదించి, సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపాల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించటం సరికాదని, తదితర డిమాండ్ల సాధనకు నిరవధిక సమ్మె చేపట్టినట్టు చెప్పారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చనందునే మళ్లీ సమ్మె చేపడుతున్నామన్నారు. స్పష్టమైన హామీ వచ్చేంతవరకు సమ్మె విరమించేది లేదని తేల్చిచెప్పారు. సమ్మెలో సంఘం ప్రతినిధులు కె. రామచంద్రం, మనోహర్, చందర్‌రావు, నాంపల్లి తిరుపతిరెడ్డి, మీణ , శ్రీలత , వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట ఐకేపీ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న సిబ్బంది

'సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి'

సిద్ది పేట రూరల్ : ఇందిరాక్రాంతి పథకంలో కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంట్ అటెండర్, వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్న సిబ్బందిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ఐకేపీ కార్యాలయం వద్ద సమ్మెకు దిగారు. సంఘం నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సెర్ప్ హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, రూ.18,500 కనీస వేతనంగా ఇవ్వాలని ఆరోగ్య, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. ఒత్తిడి లేని పని కల్పించాలని, శ్రీనిధి ద్వారా వచ్చే లాభాల్లో తమకు కూడా వాటా వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. సమయపాలన లేకుండా వెట్టి చాకిరి చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

ప్రగతిపథంలో తెల్లాపూర్

పంచాయతీలో నాలుగేళ్లలో రూ.16 కోట్ల పనులు

రామచంద్రాపురం : సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలంలోని తెల్లాపూర్ గ్రామపంచాయతీ అభివృద్ధిలో జడ్ స్పీడ్‌తో దూసుకుపోతోంది. మౌలిక వసతుల పెద్దపీట వేస్తున్నారు. గ్రామంలో పచ్చదనం, పారిశుధ్యాన్ని పాటిస్తూ ప్రగతిపథం వైపు పయనిస్తున్నారు. గ్రామానికి 'జిల్లా ఉత్తమ పంచాయతీ'గా కూడా అవార్డు వచ్చింది. గడిచిన నాలుగేళ్లలో రూ.16 కోట్లు పనులను చేపట్టారు.14,403 మంది జనాభా కలిగిన తెల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఐదు కాలనీలు, పది వెంచర్లు ఉన్నాయి. 16 మంది పంచాయతీ సభ్యులు, నలుగురు ఎంపీటీసీలు, జడ్పీటీసీ సహకారంతో సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి అందరిని కలుపుకుని వెళుతూ అభివృద్ధిలో ముందు నిలుపుతున్నారు. దాతల సహకారంతో రూ.కోటి వ్యయంతో గ్రామ పంచాయతీ భవన్నాన ఆధునిక హంగులతో నిర్మించారు. ఇందులో రూ. 10 లక్షలు మాత్రమే పంచాయతీ నిధుల నుంచి వెచ్చించినవి. తెల్లాపూర్ పంచాయతీ భవనం వంటి భవనం జిల్లాలో ఎక్కడా లేదు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో, పాత భవనాన్ని కూల్చివేసి నూతన భవనానికి శ్రీకారం చుట్టారు.

రోల్'మోడల్' స్కూల్

- రూ. 3 కోట్లతో సర్కారు బడికి భవనం
- కావేరి సీడ్స్ అధినేత భాస్కర్‌రావు చేయూత
- అధునాతన వసతులతో 6 నెలల్లో నిర్మాణం
- మంత్రి హరీశ్‌రావు చొరవతో సాధ్యం
- జిల్లాలోనే తొలి పాఠశాలగా గుర్తింపు
- పారుపల్లి ప్రభుత్వ పాఠశాలకు వైభోగం

సిద్ది పేట మునిసిపాలిటీ : అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తున్న సిద్దిపేట నియోజకవర్గం మరో అధ్భుతానికి వేదికగా మారనుంది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా కార్పొరేట్ హంగులతో పట్టణంలోని పారుపల్లి ప్రభుత్వ పాఠశాల సిద్ధమైంది. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి హరీశ్‌రావు చొరవతో కావేరి సీడ్స్ అధినేత భాస్కర్‌రావు ఈ మహోత్తర ఘట్టాన్ని పూర్తి చేశారు. త్వరలోనే 400మంది విద్యార్థులు ఈ నూతన భవనంలో అడుగులు పెట్టడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

శిథిలావస్థ నుంచి కార్పొరేట్ స్థాయికి

సిద్దిపేటలోని పురాతనమైన పారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మంది ప్రముఖులు విద్యాబుద్ధులు నేర్చుకున్నారు. నాణ్యమైన విద్యకు పెట్టింది పేరు. కాలక్రమేణా ఈ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయాందోళనకు గురయ్యేవారు. విషయం తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు ఆరునెలల క్రితం నూతన భవన నిర్మాణం కోసం పూనుకున్నారు. కావేరీ సీడ్స్ కంపెనీ అధినేత గుండవరం భాస్కర్‌రావు విద్యారంగంపై ఉన్న ఆసక్తిని గమనించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పారుపల్లి పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించి ఇవ్వడానికి ఆయన సంతోషంగా అంగీకరించారు. ఇంకేముంది శరభేశ్వర ఆలయ సమీపంలో చకచకా మూడు అంతస్థుల భవనం కార్పొరేట్ హంగులతో సిద్ధమైంది.


వంట గది


డిజిటల్ క్లాస్‌రూం


డైనింగ్ హాల్

సర్కారు బడిలో సకల వసతులు

రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ పాఠశాలలో లేని విధంగా పారుపల్లి పాఠశాలలో సకల సౌకర్యాలను కల్పించారు. మూడు అంతస్థుల భవనాన్ని అత్యంత పటిష్టంగా నిర్మించటంతో పాటు అద్భుతమైన వసతులను పొందుపర్చారు. 15 తరగతి గదులు, 2 డిజిటల్ క్లాస్ రూంలు అలాగే విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, ప్రిన్సిపాల్ గది, స్టాఫ్ రూం, లైబ్రరీ, కంప్యూటర్‌హాల్ మొదలైన వాటిని నిర్మించారు పెద్దసంఖ్యలో పుస్తకాలను సమకూర్చారు. 24 కంప్యూటర్లు అందుబాటులో ఉంచారు. ప్రతి తరగతి గదిలో సీసీ కెమెరాలు, మూడు చోట్ల టీవీలు, ఇంటర్‌నెట్ వసతి, మోడల్ ఫర్నీచర్‌ను అందించారు. త్వరలోనే ఈ పాఠశాల నూతన భవనాన్ని మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు.

మంత్రి చొరవ.. భాస్కర్‌రావు చేయూత

నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దడంపై మంత్రి హరీశ్‌రావుప్రత్యేక దృష్టి సారించారు. పలు పారిశ్రామిక సంస్థల ప్రోత్సాహంతో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డ్యూయల్ డెస్కులు, డిజిటల్ క్లాస్‌రూంలు, మంచి నీటి సౌకర్యం, అదనపు తరగతి గదులు నిర్మించేలా చేశారు. తొలిసారిగా రూ.3కోట్ల పైచిలుకుతో పారుపల్లి పాఠశాలకు భవనాన్ని నిర్మించి ఇవ్వడంలోనూ ఎనలేని పాత్ర పోషించారు.


గుండవరపు భాస్కర్


మంత్రి హరీశ్‌రావు

వరంగల్‌అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్‌కు చెందిన గుండవరం భాస్కర్‌రావు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు. విద్యారంగంపై ఎనలేని మక్కువ. తన తల్లిదండ్రుల శ్రమతో కష్టపడి చదివి ఎమ్మెస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశారు. పట్టుదలతో వ్యాపారం ప్రారంభించి కావేరి సీడ్స్ కంపెనీని స్థాపించి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. తన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కూడా ఇదే స్థాయిలో అభివృద్ధి చేశారు. భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలకు టీవీలు, ఫర్నీచర్‌లతో పాటూ విద్యార్థులకు బ్యాగులు, పరికరాలు పంపిణీ చేశారు.

మంత్రి సహకారంతోనే పూర్తి చేశాం.

- డాక్టర్ గుండవరపు అర్జున్‌రావు, కావేరి సీడ్స్ ప్రతినిధి



శిథిలమైన ప్రభుత్వ పాఠశాలకు మంచి రూపాన్ని అందించాలనుకున్నాం. మంత్రి హరీశ్‌రావు మాకు అన్ని విధాల తోడ్పాటు అందించారు. ఇంత మంచి భవనాన్ని నిర్మించి ఇవ్వటం ఒక ఎత్తయితే దాన్ని నిర్వహించటం మరో ఎత్తు. అందుకే సిద్దిపేట ఎంచుకున్నాం. రోల్ మోడల్‌గా ఉంటున్న ఈ నియోజకవర్గంలో మా వంతుగా ఈ భవనాన్ని నిర్మించాము. విద్యాపరంగా, వ్యవసాయ పరంగా కావేరి సీడ్స్ అధినేత భాస్కర్‌రావు ఎనలేని చేయూత అందిస్తారు.

రీ సర్వేకు అడ్డంకులు

- సిగ్నల్స్ లేవు, మిషన్లు పనిచేయవు..
- నిలిచిన ఇంటర్నెట్ సేవలు
- దౌలాపూర్‌లో ఆగిన రీసర్వే
- మొరాయిస్తున్న డీజీపీఎస్ మిషన్లు

జగదేవ్‌పూర్: భూముల లెక్క పక్కాగా తేల్చేందుకు ప్రభుత్వం చేపట్టిన రీసర్వేకు అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఇంటర్నెట్ సక్రమంగా పనిచేయక డీజీపీఎస్(డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం) మిషన్లు మొరాయించడంతో రీసర్వే ముందుకు సాగడం లేదు.

భూముల రీసర్వే చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించి రంగారెడ్డి జిల్లాలోని రెండు గ్రామాలు, సిద్దిపేట జిల్లాలోని జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నారు. నాలుగు రోజుల క్రితం రీసర్వే చేయడానికి అధికారుల బృందం దౌలాపూర్ గ్రామానికి చేరుకుంది. నలుగురు సర్వేయర్లు, 8 మంది వీఆర్వోలు నాలుగు బృందాలుగా ఏర్పడి రీ సర్వే చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. రీ సర్వేను స్పాషల్ టెక్నాలజీస్‌కు అప్పగించారు. స్పాషల్ కంపెనీ ఎండీ అంబటి రాము సిబ్బందితో కలిసి సర్వేకు అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నారు. దౌలాపూర్‌లో ఇంటర్నెట్ సరిగా పనిచేయకపోవడంతో పాటు సర్వే ముందుకు సాగడం లేదు. మూడు డీజీపీఎస్ మిషన్లను తీసుకొచ్చినప్పటికీ మూడు మిషన్లుమొరాయిస్తున్నాయి. బుధవారం మధ్యాహ్నానికి ఓ మిషన్ పనిచేస్తున్నట్లు కంపెనీ సిబ్బంది తెలిపారు. 4 జీ ఇంటర్నెట్ సర్వీస్ ఉంటేనే డీజీపీఎస్ సర్వే చేయడం సాధ్యమవుతుంది. దౌలాపూర్‌లో 2జీ సిగ్నల్ మాత్రమే వస్తున్నాయి. ఫలితంగా సిబ్బంది సర్వే చేయలేకపోతున్నారు. మూడు డీజీపీఎస్ మిషన్ల ద్వారా సర్వే చేయడానికి స్పెషల్ టెక్నాలజీస్‌కు సంబంధించిన ఆరుగురు సిబ్బంది వచ్చినప్పటికీ మిషన్లు పనిచేయక పోవడంతో నలుగురు ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది.


డీజీపీఎస్ మిషన్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి (ఫైల్)

4జీ సేవలకు ఏర్పాట్లు

- కలెక్టర్ వెంకట్రామారెడ్డి

దౌలాపూర్‌లో 4జీ సిగ్నల్ వచ్చేలా చర్యలు చేపడుతున్నాం. ఇంటర్నెట్ నెమ్మదిగా పని చేస్తున్నట్లు టెక్నాలజీ ప్రతినిధులు మాదృష్టికి తీసుకొచ్చారు. ఇంటర్నెట్ వేగం పెంచడానికి అవసరమైన చర్యలు చేపడు తున్నామన్నారు. ఇందుకోసం ఆయా టెలికాం కంపెనీ లతో కూడా మాట్లాడాం. గురువారం నుంచి 4జీ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

మరో రెండు మిషన్లను తెప్పిస్తున్నాం

- అంబటి రాము, స్పాషల్ కంపెనీ ఎండీ

ముందుగా తెచ్చిన డీజీపీఎస్ మిషన్లు సరిగా పనిచేయకపోవడం నిజమే. మరో రెండు మిషన్లు అదనంగా తెప్పిస్తున్నాం. వాటి ద్వారా వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేస్తాం.

సినిమాలు

సిద్దిపేట

బాలాజీ	లై
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

దుబ్బాక

శ్రీనివాస	జయ జానకి నాయక

చేర్యాల

బాలాజీ	జయ జానకి నాయక



తిమ్మాపూర్‌లో 'డబుల్' ఇళ్ల నిర్మాణం

- అర్హులైన నిరుపేదలకే కేటాయిస్తాం
- రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి



ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక: అర్హులైన నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు రెండు పడకల ఇళ్లను నిర్మించి ఇస్తోందని చెప్పారు. ఈ ఇళ్ల కేటాయింపులో రాజకీయ పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తారన్నారు. ప్రతిఒక్కరూ ఈ ఇళ్ల నిర్మాణ పనులకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం దుబ్బాకలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ర్యాకం పద్మశ్రీరాములు, తహసీల్దార్ అరుణ, పీఆర్‌డీవో భరత్‌రాజ్, ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మల్లన్న ఆలయ కమిటీ చైర్మన్ రామచంద్రం, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనరహరి పాల్గొన్నారు.

కేజీబీవీలో నేడు ఎంఆర్ వాక్సిన్ పంపిణీ

- భూంపల్లి పీహెచ్‌సీ వైద్యుడు అరుణ్‌కుమార్

మిరుదొడ్డి: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో విద్యార్థినులకు గురువారం ఎంఆర్(మిజిల్లా రూబెల్లా) వ్యాక్సిన్‌ను వేస్తామని భూంపల్లి పీహెచ్‌సీ వైద్యుడు అరుణ్‌కుమార్ తెలిపారు. ఎంఆర్ వ్యాక్సిన్‌ను 9 నెలల పిల్లల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు ఇస్తామని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలని ఆయన సూచించారు.

ఆడపిల్లలకు సమున్నత స్థానం కల్పించాలి

- ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్

చేర్యాల: ఆడపిల్లలకు రక్షణగా నిలిచి సమాజంలో సమున్నత స్థానంలో నిలిపేందుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని చేర్యాల ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ అన్నారు. చేర్యాలలోని అంగన్‌వాడీ కేంద్రం-12లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ కేంద్రంలోని చిన్నారులు శ్రీధర్‌కు 'బేటీ బచావో.. బేటీ పడావో' రాఖీలు కట్టారు. శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్ష, అపోహలు వీడాలని సూచించారు. వారికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త సోమవరపు భాగ్యలక్ష్మి, హెల్పర్ రుక్కమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. మండలంలోని వేచరేణి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-3లో బాలురు సర్పంచు తాళ్లపల్లి జ్యోతివెంకటేశ్, ఎంపీటీసీ బింగి కనకమ్మకనకయ్యలకు 'బేటీ బచావో..బేటీ పడావో' రాఖీలు కట్టారు.

కొమురవెల్లి మండలంలో

కొమురవెల్లి మండల కేంద్రంలోని 1, 2, 3, 4అంగన్ వాడీ కేంద్రాల్లో పూర్వప్రాథమిక విద్యపై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. అనంతరం సర్పంచు భిక్షపతి, ఎంపీటీసీ కడెం నిర్మలకు రాఖీలు కట్టించారు. పోసాన్‌పల్లి గ్రామ అంగన్‌వాడీలోనూ వేడుకలు జరిగాయి.



చేర్యాలలోని అంగన్‌వాడీ కేంద్రం-12లో ఎంపీపీ శ్రీధర్‌కు రాఖీ కడుతున్న చిన్నారి

ప్రారంభానికి నోచని ఆరోగ్య ఉప కేంద్రం

- నిర్మాణం పూర్తయి మూడేళ్లయినా పట్టించుకోని వైనం
- గ్రామీణ ప్రజలకు అందని వైద్యం
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం



నాగపురిలో నిరుపయోగంగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం భవనం

చేర్యాల: రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేసి, కార్పొరేట్ తరహా వైద్యసేవలు అందించాలని ప్రభుత్వం చెబుతున్నా మారుమూల గ్రామాల్లో అమలుకు నోచుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు చెప్పినా సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనంతో గ్రామీణ వైద్యం అందని ద్రాక్షగా మారింది. ఇందుకు చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రమే నిదర్శనం.

మారుమూల గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న సదుద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013లో ఏపీఎంఎస్ఐడీసీ ద్వారా చేర్యాల మండలం నాగపురి గ్రామానికి ఆరోగ్య ఉప కేంద్రం మంజూరయ్యింది. ఈ ఉప కేంద్ర భవన నిర్మాణానికి రూ.8.30లక్షల నిధులు మంజూరు చేయడంతో కాంట్రాక్టర్ పనులు పూర్తిచేశాడు. అయితే.. భవనాన్ని నిర్మించి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా మారింది. భవనం ఆవరణలో గడ్డి, పిచ్చిమొక్కలు మొలిచాయి. ఆస్పత్రి నిర్వహణకు సంబంధించి వైద్యులు, సిబ్బంది ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో నాగపురితో పాటు సమీప గ్రామాల ప్రజలకు వైద్యం అందడం లేదు. దీంతో సిద్దిపేట, గజ్వేల్ తదితర ప్రాంతాలకు వెళుతున్నారు. దగ్గొచ్చినా, జ్వరమొచ్చినా 10 నుంచి 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోందని నాగపురివాసులు వాపోతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో కొనసాగిన సమయంలో జిల్లా సరిహద్దులో ఉన్నందున సమీప ప్రాంతంలోని పేదప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ఉపకరిస్తుందని ఇక్కడ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే.. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని చందంగా మారింది ఈ భవనం. కొత్త జిల్లాల ఏర్పాటుతో సీఎం కేసీఆర్ సొంత జిల్లాలో విలీనమైనా ఈ ఆస్పత్రి దుస్థితి మారకపోవడంతో ప్రజలు విస్తుపోతున్నారు.

ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి, వైద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి నాగపురిలోని ఆరోగ్య ఉప కేంద్రం భవనాన్ని ప్రారంభించి, మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఎవరిని కోరినా పట్టించుకోలేదు

- బీ.కర్ణాకర్, వార్డు సభ్యుడు, నాగపురి



ఆరోగ్య ఉపకేంద్ర భవనంలో వైద్యసేవలు అందించాలని గ్రామస్తులంతా ప్రజాప్రతినిధులు, అధికారులను పలుమార్లు వేడుకున్నాం. వినతిపత్రాలిచ్చాం. ఎవరూ పట్టించుకోవడం లేదు. మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామారెడ్డి స్పందించి ఆదుకోవాలి.

ప్రాణాలు పోవాల్సిందేనా?

- గూడెపు మహేశ్, నాగపురి



నాగపురితో పాటు సమీప గ్రామాలకు వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రానికి భవనాన్ని ఏర్పాటు చేశారు. దానిని ప్రారంభించకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రాణాలు పోయే వరకు ఎవరూ పట్టించుకోరా?

విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ



విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను అందజేస్తున్న తిరుపతిరెడ్డి

చేర్యాల: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కత్తుల తిరుపతిరెడ్డి తన తండ్రి రాజమల్లారెడ్డి స్మారకార్థం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ ల్యాగల యాదయ్య, ఎంపీటీసీ కోట వెంకటస్వామి చేతుల మీదుగా వాటిని అందజేశారు. తిరుపతిరెడ్డి సేవాభావాన్ని వారు కొనియాడారు. అలాగే జయశంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు పలువురికి బహుమతులు అందజేసి, వాటర్‌ట్యాంక్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పుష్ప, ఉపాధ్యాయులు మల్లేశం, వేణుగోపాలచారి, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకునూరులో

మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన భైరవభట్ల లక్ష్మణమూర్తి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం జడ్పీహెచ్ పాఠశాలకు రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. 6 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని, అంగన్‌వాడీ పాఠశాలకు రూ.5వేలు విరాళంగా ఇచ్చారు.

కాగా.. పాఠశాల హెచ్‌ఎం కనకారెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోత్సహకాలను అందజేశారు.

మిరుదొడ్డిలో

మిరుదొడ్డి: మండల కేంద్రమైన మిరుదొడ్డిలో బుధవారం జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులకు హెచ్‌ఎం రాజిరెడ్డి ప్లేట్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు తాను ఏదోరకంగా సహాయం చేస్తూ, వారి సమస్యలను తీర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటినుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు

చేర్యాల టౌన్: స్థానిక పెద్దమ్మగడ్డ జడ్పీహెచ్ఎస్‌లోని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌లో గురువారం నుంచి 2017-18 విద్యాసంవత్సరానికి టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు ప్రారంభించనున్నట్లు పీజీహెచ్‌ఎం జి.రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 4వ తేదీలోగా ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్ పొందవచ్చని, ఈ అవకాశాన్ని చేర్యాల ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని రాములు కోరారు.

అనుమతిలేని వెంచర్లలో ప్లాట్లు కొనొద్దు

- ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్

చేర్యాల: చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా చేసిన లే-అవుట్లలో ప్లాట్లు కొనుగోలుచేసి ప్రజలు మోసపోవద్దని చేర్యాల ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమురవెల్లి ప్రాంతాల్లో విచ్చలవిడిగా చేపట్టిన అక్రమ లే-అవుట్‌లపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. అనుమతులు లేని వెంచర్లపై ప్రత్యేకదృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు వ్యవహరించాలని కోరారు. మిల్లులు, ఫంక్షన్ హాల్స్ నిర్వహిస్తున్నవారు తప్పక అనుమతులు పొందడంతో పాటు వెనుక భాగంలో ఉన్న రైతుల రాకపోకలకు సహకరించాలని ఆయన కోరారు.

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి

◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9985410904, 7386571292

◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9948464409, 9985425475

◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985411090

దృఢ సంకల్పంతో లక్ష్యాలను చేరుకోవాలి

- వ్యక్తిత్వ, మానసిక వికాస నిపుణుడు వీరేందర్
- 'వ్యక్తిత్వ వికాసం, డ్రగ్స్ అవేర్నెస్'పై విద్యార్థులకు అవగాహన సదస్సు

సిద్దిపేట కల్చరల్: దృఢ సంకల్పంతో విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని వ్యక్తిత్వ, మానసిక వికాస నిపుణుడు డాక్టర్ సి.వీరేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్(టీఎస్కేసీ) అధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం, డ్రగ్ అవేర్నెస్' అపూ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రధానచార్యులు ఎ.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ వీరేందర్ మాట్లాడారు. నేటి యువత ప్రధానంగా ఎటువంటి లక్ష్యాలు లేకుండా పెడదారి పడుతోందని, వారు దృఢ సంకల్పంతో తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. దృఢమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నట్లయితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కష్టమేమీ కాదన్నారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు ధర్మాలు నేర్చుకుంటే ఎటువంటి దురలవాట్లకు లోనుకారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి, టీఎస్కేసీ సమన్వయకర్త నాగుల వేణు, అధ్యాపకులు హరినాథ్‌శర్మ, హుస్సేన్, సుదర్శన్, రామాచారి, దుర్గాప్రసాద్, అనూరాధ, సువర్ణదేవి, బేబి రమణి పాల్గొన్నారు.



వీరేందర్‌ను సన్మానిస్తున్న కళాశాల బృందం, సదస్సుకు హాజరైన విద్యార్థులు

పుస్తె, మట్టెల పంపిణీ



పుస్తె, మట్టెలను అందజేస్తున్న యాదగిరి

నంగునూరు: మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన పేరుమని లక్ష్మి, బాల్‌నర్సయ్యల రెండో కుమార్తె చంద్రకళ వివాహానికి సర్పంచ్ దేవులపల్లి యాదగిరి సొంత ఖర్చులతో పుస్తెమట్టెలు ఉచితంగా అందజేశారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెలికాని యాదిగిరి, అనరాజుల నాగరాజు, దాసరి కిషన్, ప్రశాంత్, రాజు, నరేశ్, ఆంజనేయులు, మల్లయ్య పాల్గొన్నారు.

సిద్దిపేటలో

సిద్దిపేట టౌన్: స్థానిక ఆరో వార్డుకు చెందిన నిరుపేద యువతి పుష్పలత వివాహానికి బుధవారం ఆ వార్డు కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మి ఆనంద్ పుస్తెమట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, శ్రీనివాస్, బాల్‌నర్సు, ఆశయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి గణేశ్ దీక్షలు

సిద్దిపేట రూరల్: గణేశ్ సేవాసమితి సిద్దిపేట వారి ఆధ్వర్యంలో 25వ తేదీ వినాయక చవితి రోజు అర్ధమండల గణేశ్ దీక్షలు ప్రారంభమవుతాయని ఆ సేవా సమితి సిద్దిపేట దీక్షల గురుస్వామి తోట వెంకటేశం తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 13 ఏళ్ల నుంచి సిద్దిపేటలో ఈ దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. దీక్షలు చేపట్టే భక్తులు వివరాలకు 9247509101, 9959566107 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో రాజలింగం, సరాఫ్ మోహన్‌దాసు, రత్నం, వీరారెడ్డి, అశోక్, గందె ఈశ్వర్‌చరణ్, ఎస్.రమేశ్, మధు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యం

నంగునూరు: ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని నంగునూరు వైద్యాధికారి బాబు, రాజగోపాల్‌పేట పీహెచ్‌సీ హెచ్ఈవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తట్టు, రుబెల్లా రాకుండా ప్రభుత్వం గురువారం నుంచి వాక్సిన్ అందిస్తుందని వారు పేర్కొన్నారు.

సిద్దిపేట కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా రాములు

సిద్దిపేట కల్చరల్: కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా ఎర్వ రాములును నియమించినట్లు సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సొప్పదండి చంద్రశేఖర్, నంగునూరు సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు తెలిపారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తామని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే రైతులకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, నిరుద్యోగులకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు, తనకు సహకరించిన నాయకులకు ఎర్వ రాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి, నాయకులు యాదగిరి, అంబటి నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



రాములుకు నియామకపత్రాన్ని అందిస్తున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభివృద్ధి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదగిరి

నంగునూరు: బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు, నంగునూరు సర్పంచ్ దేవులపల్లి యాదగిరి అన్నారు. బుధవారం నంగునూరులో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిని పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టాలన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. దేవులపల్లి రాజేందర్, రాజు, మహేందర్, రవి, సంతు, సురేశ్, నాగరాజు, రాములు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో చెలికాని యాదగిరి, రాజు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన వారికి స్వాగతం పలుకుతున్న యాదగిరి

వైద్యశిబిరం విజయవంతం

నంగునూరు: మండలంలోని ఖానాపూర్‌లో బుధవారం బాలవికాస సంస్థ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైందని ఆ సంస్థ ప్రతినిధి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శిబిరంలో లలితా భవానీ ఆస్పత్రి వైద్యుడు రాజేశ్వర్ రోగులకు వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో వృద్ధుడిని పరీక్షిస్తున్న వైద్యుడు

రేపు సిద్దిపేటలో

సిద్దిపేట రూరల్: స్థానిక ఆర్డీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మన చంద్రారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో గ్లోబల్ ఐ-సన్‌షైన్ హాస్పిటల్ వైద్యులు రోగులకు చికిత్స చేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైద్య ఆరోగ్యశాఖలో పోస్టులకు కౌన్సెలింగ్ వాయిదా

సిద్దిపేట రూరల్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎన్‌హెచ్‌ఎం, ఆర్‌బీఎస్‌కే పథకాల ద్వారా నియమించనున్న పోస్టులకు సంబంధించి అభ్యర్థులకు గురువారం జరగాల్సిన కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్లు జిల్లా వైద్యాధికారి ప్రవీణ్‌చందర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తదుపరి తేదీని వెల్లడిస్తామన్నారు. అభ్యర్థులు గురువారం కౌన్సెలింగ్ కోసం కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు.

నేటి నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు

సిద్దిపేట మునిసిపాలిటీ: ఓపెన్ టెన్త్, ఇంటర్ సీఈసీ, హెచ్ఈసీలలో 2017-18 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రశాంత్‌నగర్‌లోని ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ హరికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి సెప్టెంబరు 4వ తేదీ వరకు అపరాధ రుసుము లేకుండా, సెప్టెంబరు 5 నుంచి అక్టోబరు 4వ తేదీ వరకు అపరాధ రుసుముతో ఫీజు చెల్లించి ప్రవేశాలు పొందవచ్చన్నారు. చదువు మధ్యలో ఆపేసినవారు, గృహిణిలు, ప్రైవేటు ఉద్యోగులకు ఇది చక్కని అవకాశమన్నారు. ఇతర వివరాలకు 9908692678 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆయన తెలిపారు.

క్రమశిక్షణతోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుతారు

- తడ్కపల్లి సర్పంచ్ గడ్డం బాలనర్సయ్య



పారితోషికం పొందిన విద్యార్థులతో పాలకవర్గం, ఉపాధ్యాయులు

సిద్దిపేట రూరల్: క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడతారని సిద్దిపేట మండలం తడ్కపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం బాలనర్సయ్య అన్నారు. బుధవారం గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. 2016-17 ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, బాసర ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ పొందిన 8 మంది విద్యార్థులకు ఒక్కొకరికి రూ.1000 చొప్పున ప్రధానోపాధ్యాయుడు గన్నె రాజిరెడ్డి ప్రోత్సాహకాన్ని అందించటం సంతోషకరమన్నారు. హెచ్‌ఎంగా రాజిరెడ్డి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని కొనియాడారు. 2015-16 విద్యాసంవత్సరంలోనూ 9.0 జీపీఏ, ఆపైన సాధించిన 13మంది టెన్త్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1000 ఇచ్చారని సర్పంచ్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల కవితకిష్టారెడ్డి, ఉపసర్పంచ్ టి.రమేశ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ యాదవ్వ, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు మల్లేశం, ప్రభాకర్‌రెడ్డి, నాగరాణి, సుజాత, సుహాసిని, పద్మ, వెంకట్‌రెడ్డి, రజిత, రామకిషన్, వాజిద్, ఐల్లయ్య, యాదమ్మ, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

దళిత మోర్చా ఉపాధ్యక్షుడిగా భైరి గిరి

సిద్దిపేట మునిసిపాలిటీ: భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా సిద్దిపేటకు చెందిన భైరి గిరి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించి పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డికి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్ యాదవ్, నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, గోపినాథ్, ఎద్దు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందుకుంటున్న గిరి



హుస్నాబాద్‌లో సినిమా
వెంకటేశ్వర
జయ జానకి నాయక

బైరాన్‌పల్లిలో బేటీ పడావో.. బేటీ బచావో



సర్పంచ్‌కు రాఖీ కడుతున్న చిన్నారి

మద్దూరు: మండలంలోని బైరాన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాలో బుధవారం బేటీ పడావో... బేటీ బచావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజమల్లయ్యకు చిన్నారులు రాఖీలు కట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను చక్కగా చదివించి మంచి ప్రయోజకులను చేయాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం తల్లి దండ్రులకు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మీనాంజనేయులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం నహీదా సుల్తానా, ఉపాధ్యాయులు సిద్దారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు విజయ, స్వరూప, వార్డు సభ్యులు శ్రీనివాస్, నర్సింహులు, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

బయోమెట్రిక్‌తో రేషన్ అక్రమాలకు చెక్



ఈ - పాస్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న సాయన్న, రాంచందర్

అక్కన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సరుకులు ప్రజలకు సక్రమంగా అందాలనే ఉద్దేశంతో బయోమెట్రిక్ పద్ధతిని ప్రవేశపెట్టిందని దీంతో బియ్యం అక్రమ రవాణా చెక్ పడుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న అన్నారు. బుధవారం మండలంలోని రామవరంలో ఈ పాస్ యంత్రాన్ని తహసీల్దార్ రాచందర్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, ఎంపీటీసీ సౌందర్య, వీఆర్వో అగ్గిరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

హుస్నాబాద్ రూరల్: మండలంలోని మీర్జాపూర్, గాంధీనగర్ గ్రామాల్లో బుధవారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. అమ్మవారికి ఇంటింటా నైవేద్యం తయారు చేసి బోనం సమర్పించారు. పిల్లాపాపలను చల్లంగా చూడాలని, పాడిపంటలు బాగా పండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో సర్పంచులు విజయ, వసంత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రాక

బెజ్జంకి: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శివాలయం, పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాన తోపాటు వాటర్ ప్లాంటు, సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం రానున్నట్లు మండల అధ్యక్షుడు రామకృష్టారెడ్డి, తెలిపారు.

రూబెల్లా టీకా తప్పనిసరిగా వేయించాలి

బెజ్జంకి: 9నుంచి 15సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా మిజెల్సు రూబెల్లా టీకాలను వేయించాలని జడ్పీటీసీ శరత్‌రావు సూచించారు. బుధవారం ఈ టీకాపై అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన బెలూన్‌ను ఆయన ఎగురవేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రూబెల్లా వ్యాధి గర్భంతో ఉన్న మహిళకు సోకితే పుట్ట బోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం పడి కంటి లోపాలు, వినికిడి, మెదడు, గుండె సంబంధిత సమస్యలు కలుగుతాయన్నారు. ఆగస్టు 17నుంచి 25వ తేదీ వరకు అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ, కమ్యూనిటీ బడుల్లో, ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా టీకాలు వేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దామోదర్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎస్‌ఐ అభిలాష్, ఉప సర్పంచ్ సుధీర్‌రెడ్డి. వైద్యులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీపతి, ఎంపీటీసీ రాజయ్య, లయన్సు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్‌కు లేదు

- అభివృద్ధి జరగలేదనడం సరికాదు
- నగర పంచాయతీ చైర్మన్ చంద్రయ్య



విలేకరులతో మాట్లాడుతున్న చంద్రయ్య

హుస్నాబాద్: మంత్రి హరీశ్‌రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ భూక్య మంగ, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్నతో కలిసి విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ రూ. 1,500 కోట్లు తీసుకువచ్చిన ఘతన ఆయనదేనన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కృషి చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి జరగడం లేదని విమర్శించడం తగదన్నారు. సోమవారం ఒక్కరోజే రూ. 15కోట్లతో వివిధ అభివృద్ధి పనులను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ మూడున్నర సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందన్నారు. దీన్ని ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు అనవసర ఆరోపణలకు దిగుతున్నారని మండిపడ్డారు. హుస్నాబాద్ సిద్దిపేట జిల్లాలో కలిసిన తరువాత ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఆర్డీవో, ఆర్టీఏ, ఏసీబీ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. మంత్రి హరీశ్‌రావు హుస్నాబాద్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు వకంకణం కట్టుకున్నారని, కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేయడంతో పనులు జరగడం లేదన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదని కాంగ్రెస్ నాయకులు నిరూపించేందుకు సిద్ధంగా ఉంటే ముందుకు రావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న సవాల్ విసిరారు. సమావేశంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, నారాయణ, పట్టణ అధ్యక్షుడు అన్వర్, నాయకులు బీలు నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

కల్లుగీత కార్మిక సంఘం
జిల్లా అధ్యక్షుడు కొంరయ్యగౌడ్

అక్కన్నపేట: సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంరయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 60సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు రూ. 10లక్షల రిటైర్డు మెంట్ బెనిఫిట్ కల్పిస్తూ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే నెలకు రూ. 3వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాద వశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు రూ. 10లక్షల పరిహారం, వికలాంగుడైతే రూ. 5లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గీత వృత్తిని అభివృద్ధి చేసేందకుఉ ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ మావో



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌మావో

మద్దూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్‌మావో పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, కేజీటూపీజీ ఉచిత విద్య, ఉద్యోగాల భర్తీ, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. దళితులపై దాడులు జరుగుతుంటే కేంద్రం గోరక్ష దళాల పేరుతో సమస్యను పక్కదారి పట్టిస్తోందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి యాద గిరి, విజేందర్, మహేందర్, షఫీ, ఎల్లయ్య, సావిత్రి రమేష్, పాల్గొన్నారు.



అడవి పందుల దాడిలో ధ్వంసమైన మొక్కజొన్న పంట

అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

కోహెడ: మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంటను ధ్వంసమైంది. గ్రామానికి చెందిన కొమిడి బాల్‌రెడ్డి తనకున్న ఐదు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారు. మంగళవారం రాత్రి అడవి పందుల దాడి చేసి ఎకరన్నర పంటను ధ్వంసం చేశాయి. దీంతో రూ. 50వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాల్‌రెడ్డి కోరారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

కోహెడ: మండలంలోని కూరెల్ల గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి బుధవారం సర్పంచ్ శ్రీకాంత్, ఎంపీటీసీ బాల్‌రాజ్ భూమిపూజ చేశారు. గ్రామంలోని ఆలయం ఇరుకుగా ఉండడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో దాతలు, గ్రామస్తుల సహకారంతో నూతన ఆలయం నిర్మిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, శంకర్, జాలిగం రవీందర్, వెంకటేశ్వర్లు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

మద్దూరు: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఎస్‌టీయూ మండల అధ్యక్షుడు స్వర్ణకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సర్వీస్ రూల్స్‌కు అనుగుణంగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో హెల్త్‌కార్డులు అమలయ్యేలా చూడాలన్నారు. డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకయ్య, విజయ్‌కుమార్, నిర్మల, నర్సయ్య, అనిత, యాదయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

కోహెడ: మండలంలోని తీగలకుంటపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం సర్పంచ్ శంకర్ టై, బెల్టులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మహేందర్ వీటిని సమకూర్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శోభ, ఉపాధ్యాయులు రాము, ఓదయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, వార్డు సభ్యులు సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, రాకేష్, శ్రీనివాస్ ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు సామూహిక సత్యనారాయణ వ్రతం

హుస్నాబాద్ రూరల్: మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కైలాసవాసి అధ్యక్షుడు వెంకటేశ్వరగుప్త ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వత్రాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు

కోహెడ: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎంపీపీ స్వామి, జడ్పీటీసీ లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ అన్నారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు అడ్డుతగులుతున్నారని మండిపడ్డారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	పిదా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి / తూఫాన్
వెంకటేశ్వర	జయ జానకి నాయక

విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జిల్లా కన్వీనర్ బండోజు నాగభూషణం


సమావేశంలో మాట్లాడుతున్న నాగభూషణం

వర్గల్: విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కన్వీనర్ బండోజు నాగభూషణం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం వర్గల్‌లోని మల్లన్న ఆలయ ప్రాంగణంలో మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనలో అలుపెరగని పోరాటం చేసిన ప్రొఫెసర్ జయశంకర్, ప్రాణత్యాగం చేసిన శ్రీకాంత్‌చారి మన కులానికి చెందిన వారే అని గుర్తుచేశారు. విశ్వకర్మలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలసిన సమయం వచ్చిందన్నారు. గ్రామ, మండల కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం మండల నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు వేణుచారి, యూత్ విభాగం రాష్ట్ర నాయకుడు గణేశ్‌చారి, నియోజకవర్గం నాయకులు వెంకటాచారి, పరమేశ్వరచారి, కొండాచారి, వర్గల్ మండల అధ్యక్షుడు పెంటచారి, గౌరవ అధ్యక్షుడు బుచ్చిరాం, గ్రామ అధ్యక్షుడు రామచంద్రాచారి, ఆంజనేయచారి పాల్గొన్నారు.

మండల కమిటీ నియామకం

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ వర్గల్ మండల నూతన కమిటీని నియమించారు. మండల అధ్యక్షుడిగా మెడోజి పెంటచారి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్‌చారి, మెట్టయ్యచారి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్‌చారి, కార్యదర్శులుగా నవీన్, నర్సింహాచారి, కోశాధికారి గా గణేశ్‌చారి, సభ్యులుగా నర్సింహాచారి, బ్రహ్మం, కృష్ణాచారి, రాజుచారి, లక్ష్మణ్, రాజేశ్వర్, వెంకటేశం, ప్రభాకర్, మురళిచారి నియమితులయ్యారు. వీరితో జిల్లా నాయకులు ప్రమాణ స్వీకారం చేయించారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె


ధర్నా నిర్వహిస్తున్న తపాలా ఉద్యోగులు

గజ్వేల్ అర్బన్: కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పిలుపు మేరకు గజ్వేల్‌లో తపాలా శాఖ సిబ్బంది బుధవారం నిరవధిక సమ్మెను చేపట్టారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ సూచించిన సవరణలతో ఏడవ వేతన కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను అమలు చేయాలన్నారు. తమ డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలమవ్వడంతో విధులను బహిష్కరించి సమ్మెబాట పట్టినట్లు సిబ్బంది రాంచందర్‌రావు, మల్లికార్జున్, మల్లేశం, మల్లయ్య, నర్సయ్య, రాములు పేర్కొన్నారు.

జీడీఎస్ ఉద్యోగుల ధర్నా

మర్కుక్: పాములపర్తి సబ్ పోస్టాఫీస్ వద్ద జీడీఎస్ సిబ్బంది బుధవారం ధర్నా చేపట్టారు. పని భారం పెరిగినా వేతనం పెంచడం లేదని, పర్మనెంట్ ఉద్యోగుల మాదిరిగా తమకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీపీఎంలు నాగేందర్, శ్రీనివాస్, నజీర్, రవి, విజయ్, బాబయ్య, ఈడీఎంసీలు ముత్యాలు, మల్లయ్య, అఫ్జల్, ఈడీడీఎస్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం సమావేశాన్ని విజయవంతం చేయండి

గజ్వేల్ అర్బన్/రాయపోల్: ఈ నెల 18న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించనున్న కుమ్మరి సంఘం రాష్ట్ర సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నర్సింలు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. సమావేశానికి మంత్రులు జోగురామన్న, నాయిని నర్సింహారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, నాయకులు శ్రీనివాస్ హాజరవుతారని తెలిపారు.

ఓపెన్ స్కూల్ దరఖాస్తుల ఆహ్వానం

గజ్వేల్ అర్బన్/రాయపోల్: ఓపెన్ స్కూల్ 2017-18 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దౌల్తాబాద్ మండలం దొమ్మాట ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ నయామాకౌసర్ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఎలాంటి అపరాధ రుసుంలేకుండా ఈ నెల 17నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు, నిర్ణీత అపరాధ రుసుంతో సెప్టెంబర్ 14వ తేదీ వరకు దరఖాస్తులకు అవకాశముందన్నారు. పదో తరగతిలో ప్రవేశానికి ఓసీ అభ్యాసకులకు రూ. వెయ్యి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యాసకులకు రూ. 600లు ఆన్‌లైన్ ఛార్జీలు వంద రూపాయలు అదనంగా చెల్లించాలని తెలిపారు. ఇంటర్‌లో ప్రవేశానికి ఓసీలు రూ. 1,100, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రూ.800, ఆన్‌లైన్ ఛార్జీలు అదనంగా ఉంటాయని తెలిపారు. పూర్తి వివరాలకు 9959278794 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

కొండపాక: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సర్పంచ్ లావణ్య సూచించారు. బుధవారం మేదినిపూర్ అంగన్‌వాడీ బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విద్యులత, సిబ్బంది నాగరాణి, ఉమారాణి, పుష్పలత, ఏఎన్ఎం దేవలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఉమారాణి, పుష్పలత పాల్గొన్నారు.

రోడ్డున్న ప్రతి గ్రామానికీ బస్సు నడుపుతాం

జగదేవ్‌పూర్: రోడ్డున్న ప్రతి గ్రామానికి బస్సు నడుపుతామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ అన్నారు. బుధవారం మండలంలోని తీగుల్ గ్రామం నుంచి గజ్వేల్‌కు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలకు బస్సులను నడుపుతామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కోటయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు భాను ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు

జగదేవ్‌పూర్: మండలంలోని తీగుల్‌నర్సాపూర్‌లో గురువారం నుంచి బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు జరగనున్నాయి. గ్రామ ప్రధాన కూడలిలో బొడ్రాయిని ప్రతిష్ఠించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం తెల్లవారు జామున అంకురార్పణ, శుక్రవారం బొడ్రాయిని ప్రతిష్ఠించనున్నారు.

అధికార పార్టీది గూండాగిరి: రావుల చెన్నారెడ్డి

ములుగు: రాష్ట్రం ఏర్పాటైతే బతుకులు మారుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోందని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ రావుల చెన్నారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన మాజీ మంత్రి దామోదర్‌రెడ్డిని పోలీసులు అడ్డుకోవడం వల్ల ఆయన తలకు బలమైన గాయాలయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాజీ మంత్రులకే రక్షణ లేకుండా పోయిందన్నారు. పోలీసులు అహంభావంతో చెలరేగి పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారతాయి కానీ అధికారులు సమన్వయం పాటించి విలువలను పాటించి ఉద్యోగాలు చేయాలన్నారు. దామోదర్‌రెడ్డిని అడ్డుకోవడం వెనుక మంత్రి జగదీశ్వర్‌రెడ్డి హస్తం ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ అడ్వకేట్ జేఏసీ ముందుండి పోరాడుతుందన్నారు. ఇప్పటికైనా పాలకులు హుందాతనం కాపాడుకోవాలన్నారు. ప్రజలకు దగ్గరయ్యే మార్గాలను వెతుక్కోవాలని సూచించారు. కాదని మొండిగా వెళితే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.

ప్రాజెక్టులపై ప్రతిపక్షాల తీరు దారుణం

జీపీఎస్పీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్


గాడిపల్లి భాస్కర్

గజ్వేల్ అర్బన్: రాష్ట్రంలో చేపడుతున్న ప్రాజెక్టుల విషయంలో ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్న తీరు దారుణ మని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. బుధవారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కోటి ఎకరాలకు సాగునీరు అందించాలన్న సంకల్పంతో చేపడుతున్న ప్రాజెక్టులను ప్రతిపక్షాలు అడుగడుగునా అడ్డుపడుతూ చనిపోయిన వారి పేరుతో కోర్టుల్లో కేసులు వేస్తున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాలకు సాగునీరు ఇస్తే తమ ఉనికి కోల్పోవడం ఖాయమని భావించిన ప్రతిపక్షాలు చిల్లర పనులకు దిగుతున్నాయని ఆరోపించారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన వేములఘాట్ ప్రజలను రెచ్చగొడుతూ వారికి నష్టం చేకూరేలా ప్రతిపక్షాలు యత్నిస్తున్నాయన్నారు. ముంపు బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు ముందుకు వచ్చి ప్రాజెక్టుకు సహకరించాలని ఆయన కోరారు. ఇప్పటికే గల్లంతయిన ప్రతిపక్షాలు రాబోయే రోజుల్లో మరింత పతనం కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

నేడు నియోజకవర్గంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి పర్యటన

గజ్వేల్ అర్బన్: నియోజకవర్గంలోని ములుగు, వర్గల్, గజ్వేల్ మండలాల్లో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం పర్యటించనున్నట్లు గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ములుగు మండలం బండమైలారం, తునికిబొల్లారం గ్రామాల్లో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తారని, బండమైలారం, వర్గల్ మండలం మజీద్‌పల్లి గ్రామాల్లో 33/11కేవీ సబ్‌స్టేషన్లను ప్రారంభించి, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. గజ్వేల్ మండలం ముక్తమాసాన్‌పల్లిలో జీపీ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లను ప్రారంభించి, జాలిగామలో అంగన్‌వాడీ భవనాన్ని, పిడిచెడ్‌లో మహిళా భవనాన్ని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నేడు ములుగు మండలానికి...

ములుగు: మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు టీఆర్ఎస్ యూత్ విభాగం మండల అధ్యక్షుడు భట్టు అంజిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బండమైలారంలో సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన, తున్కిబొల్లారంలోని సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి అభినందనలు

కొండపాక: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో కొండపాక జూనియర్ కళాశాల బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కె. నాగలక్ష్మి ప్రతిభ చాటి తృతీయ బహుమతి పొందారు. దీంతో నాగలక్ష్మిని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటచారి బుధవారం అభినందించారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది గాదె వెంకన్న, శ్రీలీల, అనిత, రాములు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.


నాగలక్ష్మిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

23, 24తేదీల్లో క్రీడాకారుల ఎంపిక

గజ్వేల్ అర్బన్: ఈ నెల 23, 24 తేదీల్లో మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు ఇన్‌చార్జి ఎంఈవో సునిత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 23న బాలురు, 24న బాలికల అండర్-14, అండర్-17 వాలీబాల్, ఖోఖో, కబడ్డీ జట్ల కోసం క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ పరిధిలోని సాయి జీడీఆర్ పాఠశాల ఆవరణలో జరిగే ఎంపికకు ఆసక్తి గల క్రీడా కారులు ఉదయం 10గంటలలోపు హాజరు కావాలని కోరారు. క్రీడాకారుల ఎంపికపై ఈ నెల 17న గజ్వేల్ మండల వనరుల కేంద్రంలో పీఈటీల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని పీఈటీలందరూ సమావేశానికి విధిగా హాజరు కావాలని ఇన్‌చార్జి ఎంఈవో సునిత కోరారు.

నేటి నుంచి కుకునూర్‌పల్లి పీహెచ్‌సీలో ఎంఆర్ వ్యాక్సినేషన్

కొండపాక: కుకునూర్‌పల్లి పీహెచ్‌సీ పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం నుంచి 9 నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు మిజిల్స్, రుబెల్లా టీకా వేయనున్నట్లు పీహెచ్‌సీ డాక్టర్ కృష్ణారావు తెలిపారు. మండలంలో 5,089 మంది పిల్లలున్నట్లు గుర్తించామన్నారు. 17న కుకునూర్‌పల్లి, కొడకండ్ల, రిమ్మనగూడ గ్రామాల్లో టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఇళ్ల వద్ద సంచార వైద్య బృందాలు టీకాలు వేస్తాయన్నారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లతో 10 బృందాలు ఏర్పాటు చేసి రెండు జట్ల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

గొర్రెలను బతికించండి సారూ...

రోగాలతో మృత్యువాత పడుతున్న జీవాలు ఆందోళనలో లబ్ధిదారులు

• మండలానికి వంద యూనిట్ల పంపిణీ • వైద్య సదుపాయం కరువు • వ్యాధుల బారిన పడుతున్న గొర్రెలు



వాతావరణంలో మార్పులే కారణమా?

ప్రాంతం మారడంతో వాతావరణంలో మార్పుల వల్ల గొర్రెలు అనారోగ్యానికి గురవుతున్నాయి. ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో వైద్యాధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. వర్షాలు కురుస్తుండడంతో గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొని గొర్రెలు నిత్యం రోగాల బారిన పడుతున్నాయి. పశువుల కోసం అంబులెన్స్ సౌకర్యం కూడా లేకపోవడంతో గొర్రెల పెంపకందారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



రోగాల బారిన పడిన గొర్లు

కంది: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం నిర్వీర్యమవుతోంది. "గొర్రెలను బతికించమని లబ్ధిదారులు అధికారులతో మొరపెట్టుకుంటున్నారు. ఈ పథకంలో భాగంగా పంపిణీ చేసిన గొర్రెల ఆరోగ్య పరిరక్షణకు వైద్యాధికారులు సరైన జాగ్రత్తలు, వైద్యసేవలు అందించకపోవడం శాపంగా మారింది. మండలంలోని 17 గ్రామాల్లో వంద యూనిట్లను మంజూరు చేశారు. 2100 గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు కానీ వాటి ఆరోగ్య పరిరక్షణకు మాత్రం చర్యలు తీసుకోవడంలేదు. వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది కొరతతో పశువులకు వైద్యం అందకపోవడంతో మృత్యువాత పడుతున్నాయి. డోన్ నుంచి గొర్రెలను తీసుకొస్తూ ఇక్కడ పంపిణీ చేయడంతో వాతావరణంలో మార్పుల వల్ల అవి నిత్యం అనారోగ్యానికి గురవుతున్నాయి. వైద్యసిబ్బంది కొరతతోపాటు మందుల సరఫరాలో కూడా లోటుపాట్లు ఉన్నాయి. పథకం ద్వారా పొందే 21 గొర్రెలకు తమ వంతుగా రూ.31,500 చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ గొర్రెలను పొందిన అనంతరం వాటిని రక్షించలేకపోతున్నామనే చింత లబ్ధిదారుల్లో ఎక్కువైంది. దాంతో గొర్రెలను తీసుకోపోవడమే ఉత్తమనే యోచనలో పడుతున్నారు.

వైద్యులు అందుబాటులో లేరు



గొర్రెల పంపిణీ పథకం కింద నెల క్రితం 21 గొర్రెలు ఇచ్చారు. కానీ అవి అనారోగ్యం పాలైనా పట్టించుకోవడంలేదు. ఆస్పత్రికి తీసుకుపోతే వైద్యులు అందుబాటులో ఉండడంలేదు.

- రమేశ్, లబ్ధిదారుడు

పొట్టేలే సచ్చిపోయింది



నాకిచ్చిన పొటేలు సచ్చిపోయింది. మరి గొర్రెల సంఖ్య ఎలా పెరుగుతుంది. రోగంతో బాధపడుతున్న గొర్రెలను బతికించేందుకు డాక్టర్లు రారు. వాటి బాగోగులు చూడడం మాకు తెలవదాయే. ఇప్పటి వరకు మందులు కూడా ఇచ్చిన పాపాన పోలేదు. ఇప్పటికైనా సర్కారోళ్లు గొర్రెలను బతికించాలి.

- సుదర్శన్, లబ్ధిదారుడు

ఇంత నిర్లక్ష్యమా?

• పశువుల షెడ్ల బిల్లుల చెల్లింపుపై తాత్సారం • ఆందోళనలో పశుపోషకులు

మద్దూరు: పశుపోషణతో జీవనోపాధి పొందుతున్న రైతులకు జీవాల సంరక్షణ కోసం పాకల నిర్మించడం ఆర్థిక భారంగా మారింది. దీంతో వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. బిల్లు చెల్లంచడంలేదు. దీంతో పశుపోషకులు అప్పులపాలై లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకం అందకపోవడంతో పాడిరైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం పశుపోషకుల, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ఉపాధిహామీ పథకం కింద పశువుల షెడ్డు నిర్మాణానికి రూ. 51 వేలు, గొర్ల మేకల షెడ్డు నిర్మాణానికి రూ.49 వేలు, కోళ్ల షెడ్ల నిర్మాణానికి రూ. 94 వేలు అందిస్తున్నట్లు ప్రకటించింది. పశుపోషకులు కనీసం 4 నుంచి 6 పశువులు, గొర్లమేకల పెంపకందార్లు కనీసం 10 గోర్లుమేకలు, కోళ్ల పెంపకందార్లు కనీసం 100 కోళ్లు కలిగి ఉండాలనే నిబధనలు విధించింది. రైతులు గ్రామపంచాయతీ తీర్మానాలతో పాటు పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రంతో ఈజీఎస్ అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని తెలియజేసింది. కాగా ఒక్కో గ్రామంలో సుమారు 200 మందికిపైగా రైతులు వ్యవసాయానికి అనుబంధంగా గొర్లమేకలు, కోళ్ల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని 20గ్రామాల నుంచి సుమారు 100 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. షెడ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదని చెబుతుండటంతో ఆందోళన చెందుతున్నారు.



పశువుల షెడ్డు నిర్మించుకున్న లబ్ధిదారుడు శ్రీనివాస్

గొర్రెల షెడ్డును నిర్మించుకున్న అయిలయ్య



షెడ్డు నిర్మించి ఎనిమిది నెలలయింది

గొర్లమేకల షెడ్డు కోసం దరఖాస్తు చేసుకున్నా. షెడ్డు మంజూరైనట్లు ఉపాధిహామీ అధికారులు తెలిపారు. నిర్మాణం పూర్తయిన వెంటనే బిల్లు చెల్లిస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసి ఎనిమిది నెలలు గడిచింది. బిల్లు కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు కనికరించడం లేదు. బిల్లులు వస్తాయంటున్నారే తప్ప ఇప్పటివరకు రూపాయి కూడా రాలేదు. షెడ్డు నిర్మాణానికి రూ. 80 వేలు ఖర్చు చేశా. అధికారుల మాటలు నమ్మి అప్పులపాలయ్యా.


-అయిలయ్య, జీవీల పెంపకందారుడు

వెంటనే బిల్లు చెల్లించాలి

మెదట పశువుల షెడ్డు నిర్మాణానికి రూ. 90 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకుని షెడ్డు నిర్మాణం చేపట్టి మూడు నెలలు గడిచింది. అధికారులు సందర్శించి షెడ్డును తనిఖీ చేసి వెళ్లారు. కానీ నేటికీ బిల్లు చెల్లించలేదు. రూ. 2.50 లక్షలు అప్పుచేసి షెడ్డు నిర్మించా. వెంటనే బిల్లు చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

- చిగుళ్ల శ్రీనివాస్, పశుపోషకుడు

బతుకులు బండబారుతున్నాయ్



రోలు చెక్కుతున్న భూమయ్య

• పొద్దంతా పని చేసినా కూలి గిట్టుబాటు కష్టమే • ఎలక్ట్రానిక్ పరికరాలతో తగ్గిన రోళ్లు, ఇసుర్రాళ్ల కొనుగోళ్లు
• చిన్న గుడారంలోనే జీవిస్తున్న వడ్డెరలు • డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని వేడుకోలు

హుస్నాబాద్: పొద్దంతా పని చేసినా పూటగడవడం కష్టం. కుటుంబసభ్యులందరూ కష్టపడినా కూలి గిట్టుబాటు కాని పరిస్థితి వడ్డెరలది. ఇసుర్రాళ్లు, రోళ్లను తొలిచి చెమటోడ్చుతూ జీవనం వెళ్లదీస్తున్నారు ఒడ్డెరలు. చిన్న పాటి గుడారంలో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి వనుకుతూ జీవన నావను కొనసాగిస్తున్నారు. నూతన ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పనతో వీరు ఉపాధి కోల్పోతున్నారు. కొద్ది రోజుల క్రితం ఏ ఇంట్లో చూసినా రోళ్లు, ఇసుర్రాళ్లు ఉండేవి. ప్రస్తుతం వాటి స్థానంలో ఎలక్ట్రానిక్ పరికరాలు ఉంటున్నాయి. దీంతో వడ్డెరల ఉపాధి కష్టంగామారింది. 30 సంవత్సరాల క్రితం ఇసుర్రాళ్లు రోళ్లు చెక్కుతూ హుస్నాబాద్‌లో స్థిరపడ్డాడు. భూమయ్య, లక్ష్మీ దంపతులు ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడే గుడారం వేసుకుని పని చేస్తూ జీవిస్తున్నారు. వీరికి కుమారుడు, ఇద్దరు కూతుళ్లున్నారు. కుమారుడుతో పాటు కొడలు అనూష కూడ ఈ పనే చేస్తోంది. వారు పొద్దంతా రోళ్లు ఇసుర్రాళ్ల తయారీలోనే నిమగ్నమవుతారు. అనంతరం వాటిని గ్రామాల్లో తిరుగుతూ విక్రయిస్తారు. పొద్దంతా పని చేస్తే కూలీ కూడా గిట్టుబాటు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోళ్ల కోసం ఆదిలాబాద్ నుంచి నల్లసరపు బండను తమకు అనుకూలమైన సైజుల్లో తెప్పించుకుంటారు. ఒక్కో రాయికి రూ. 25నుంచి 50 వరకు ఖర్చవుతుంది. రోలు, ఇసుర్రాయిని చెక్కడానికి సుత్తి, ఇనుపసానాలను ఉపయోగిస్తారు. కొన్ని సందర్భాల్లో రాయి పగిలిపోతే శ్రమంతా వృథా అవుతుంది. వేరే పని తెలిక ఈ పని చేస్తూనే బతుకు వెల్లదీస్తున్నామని వారు పేర్కొంటున్నారు. వీరికి ప్రభుత్వ పథకాలు కూడా అందిన దాఖలాలు లేవు. రేషన్ కార్డులు మాత్రం ఇచ్చారని, ప్రభుత్వం నిర్మించే డబుల్ బెడ్ రూం ఇళ్లు మాకు ఇస్తారనే ఆశతో ఉన్నామని కంది భూమయ్య కుటుంబీకులు తెలిపారు.



ఇసుర్రాయి, రోళ్లకు ఆదరణ తగ్గిపోతుంది

మునుపటి లెక్క ఇసుర్రాళ్లు, రోళ్ల కొంటలేరు. ఊరు మొత్తం తిరిగినా ఒకట్రెండు కూడ అమ్ముడు పోతలేవు. మొదటి నుంచి ఈ పని చేసుకుంటనే బతుకుతున్నం. ఇది కాక వేరే పని రాదయే. రోజంతా చేసినా కూలి పడతలేదు.

- కంది భూమయ్య

డబుల్‌బెడ్ రూం ఇల్లు ఇచ్చి ఆదుకోవాలి

ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ గుడారం వేసుకుని బతుకుతున్నం. ఎండకు వానకు అరిగోస పడుతున్నం. కుటుంబం మొత్తం చిన్న గుడారంలోనే ఉంటన్నం. గవర్నమెంట్ మాలాంటోళ్లకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇత్తందట. మాకు కూడా ఇత్తే మేలు మరిచిపోం. మాకు ఇయ్యకున్న నా కొడుకు కొడలుకు ఇచ్చిన బాగుంటది.

-కంది లక్ష్మి



భూమయ్య కుటుంబం నివసించే గుడారం




సోయా ఆకుపై పొగాకు లద్దె పురుగు

పప్పు దినుసుల పంటపై

చీడపీడల బెడద

సిర్గాపూర్: ఖరీఫ్ పంటలైన మినుము, పెసర, సోయా పంటలను చీడ పురుగులు ఆశించి నష్ట కలగజేస్తున్నాయి. మండల పరిధిలోని వాసర్, వంగ్దాల్, పొట్‌పల్లి, గరిడేగాం, ముభారక్‌పూర్, అంతర్గాం, సిర్గాపూర్‌లో వర్షాదార భూముల్లో పెసర, మినుము, సోయాను రైతులు అధికంగా సాగు చేశారు. మండలంలో 1260 హెక్టార్లలో పెసర, 580 హెక్టార్లలో మినుము, 872 హెక్టార్లలో సోయా విత్తుకున్నారు. తొలకరి వర్షాలతో పైరు బాగా పెరిగింది. పంటలు పూత దశకు వచ్చే సరికి వర్షాలు కురువక ఎండుముఖం పట్టాయి. గత వారం నుంచి చెదురు ముదురు వర్షపు జల్లులకు పంటలు పచ్చబడ్డాయి. దీంతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపించింది. కాని మినుము, పెసర పంటలపై పెనుబంక చేరి నష్టం కలిగిస్తోంది. సోయాలో పొగాకు లద్దెపురుగు, దాసరి పురుగులు చేరాయి. దీని విషయమై మండల వ్యవసాయాధికారి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ చిడపీడల నివారణకు పెసర, మినుము, పంటలకు మోనోక్రొటోపాస్ ద్రావణం ఒక లీటరు నీటికి 1.5 నుంచి 2 మి.లీటర్ల కలిపి పిచికారి చేయాలని సోయాకు క్లోరోపెరిపాస్ 2.5 మి.లీటర్ల ఆయాసిపేట్ పౌడర్ 1 గ్రామును ఒక లీటరు నీటిలో కలిపి పిచకారి చేస్తే ఫలితం ఉంటుందన్నారు.





మినుము ఆకులపై పెను బంక పురుగు

ఈత మొక్కలు... మేకల పాలు



మొక్కలకు నీళ్లుపడుతున్న గీతకార్మికులు

• పెంపకంపై నిర్లక్ష్యం వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

చేర్యాల: గీతకార్మికుల జీవనోపాధి కోసం ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈతమొక్కల పెంపకానికి చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో ఎక్సైజ్‌శాఖాధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంపై గీత కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. హరితహారంలో పాల్గొని చిత్తశుద్ధితో పనిచేసేవారిని ప్రోత్సహిస్తూనే నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం మందలిస్తున్నా సీఎం కేసీఆర్ సొంత జిల్లాలోనే బేఖాతరు చేస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రతి గ్రామంలో గౌడసంఘాల సొసైటీలతో పాటు చెరువు, కుంటకట్టలపై ఈతవనాల పెంపకానికి చర్యలు తీసుకోవాలని తెలిపినప్పటికీ బేఖాతరు చేస్తున్నారన్న ఆరోపణలు అధికారులు ఎదుర్కొంటున్నారు. గతేడాది చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో వేలాది ఈతమొక్కలు నాటామని చెప్పినా, వాటిలో మూడోవంతుకుపైగా ఎండిపోయాయి. గతనెల 12న చేపట్టిన మూడో విడత హరితహారం కార్యక్రమంలోనూ వేలాదిమొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినా అమలులో నిర్లక్ష్యం వహిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ఇందుకు చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలో చోటుచేసుకున్న ఘటన నిదర్శనం. కడవేరుగు గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సంఘానికి ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల్లో గతంలో సుమారు 2వేల ఈతమొక్కలు నాటగా సగానికిపైగా ఎండిపోగా మరికొన్ని ఆశించిన స్థాయిలో పెరిగాయి. కానీ ఆ సంఘం పెద్ద నిబంధనలకు విరుద్ధంగా మొక్కలను నేలమట్టం చేసి భూమిని ఇతరులకు కౌలుకు ఇవ్వడంతో గీత కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఇటీవల కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లకు ఫిర్యాదు చేశారు. ఈవిషయమై కొద్దిరోజుల క్రితం చేర్యాల తహసీల్దార్ విజయ్‌సాగర్ విచారణ జరిపి సంఘం పెద్దతో పాటు కౌలుదారును మందలించారు. ఆభూమిలో వెంటనే తిరిగి ఈతమొక్కలు నాటించాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. సుమారు రెండు వారాల క్రితం ఈతమొక్కలను సరఫరా చేయించిన ఎక్సైజ్‌శాఖ అధికారులు నాటించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో మేకలకు మేతగా మారుతున్నాయి. అడుగు ఎత్తు కూడా లేని మొక్కలు తీసుకురాగా, వర్షాభావ పరిస్థితులకు ఎండముఖం పడుతున్నాయి. దీంతో మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు నీటిని పడుతున్నా పూర్తిస్థాయి ప్రయోజనం లేదని వాపోతున్నారు. తమ జీవనోపాధికి ఉపకరిస్తాయని భావించినా మొక్క దశలోనే కనుమరుగవుతుండడంతో ఆందోళనలో గౌడ కులస్తులు చెందుతున్నారు. వెంటనే గుంతలు తీయించి మొక్కలు నాటించాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ప్రత్యామ్నాయచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మేకలు మేసిన ఈత మొక్కలు

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హా
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యానా

10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
